తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | మంగళవారం 31 డిసెంబర్ 2024 | పేజీలు-18

# న్యూ ఇయర్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలి

## డీఎస్పీ ఎన్ లింగయ్య

న్యూ ఇయర్ వేడుకల్లో గంజాయి మరియు డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు

నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డీజే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్‌లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు

31 రాత్రి విస్తృతంగా తనిఖీలు... నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవు

నూతన సంవత్సర వేడుకలను జిల్లా ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని డీఎస్పీ నల్లపు లింగయ్య కోరారు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి డిసెంబర్ 30:**

నారాయణపేట జిల్లాలో నూతన సంవత్సర సందర్భంగా డిఎస్పీ ఎన్ లింగయ్య ఒక ప్రకటనలో మాట్లాడుతూ.... ఈనెల 31న రాత్రి జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బ్రీత్ అనలైజర్ లతో తనిఖీలు నిర్వహిస్తామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడంతోపాటు కేసులు నమోదు చేస్తామన్నారు. నిబంధనలు ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు తప్పవన్నారు.

పోలీస్ వారి సూచనలు

1. న్యూ ఇయర్ వేడుకలు 12:30ఏయం లోపు ముగించుకోవాలి.

2. రోడ్డు పైన కేక్ కటింగ్, న్యూ సెన్స్ చేసిన లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం - మిగతా2లో

# తెలంగాణ గుండెల్లో..

# కలకాలం మన్మోహన్

- ప్రధానమంత్రిగా.. రాష్ట్రానికి పురుడు పోసిన డాక్టర్ ఆయన
- సోనియాగాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చిన గొప్ప నాయకుడు
- ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం
- శాసనసభలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలని తీర్మానం.. ఆమోదం
- రుణ మాఫీకి ఆయనే స్ఫూర్తి: భట్టి
- మన్మోహన్ ప్రతిభను గుర్తించింది పీవీ
- ఆయనకూ రాజధాని ఢిల్లీలో స్మారకం ఏర్పాటు చేయాలి: కేటీఆర్
- స్కిల్స్ యూనివర్సిటీకి మన్మోహన్ పేరు పెట్టాలి: హరీశ్
- ఈ సమయంలో వియత్నాంకు రాహుల్ సంతాప తీర్మానాల్లో




**హైదరాబాద్**

మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు దేశ అత్యున్నత పురస్కారమైన భారత రత్నను ప్రదానం చేయాలని తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆయన మృతిపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానానికి శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఇటీవల మరణించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించడానికి సోమవారం శాసనసభ ప్రత్యేకంగా సమావేశమైంది. ఇందులో మన్మోహన్‌కు భారత రత్న పురస్కారం ప్రదానం చేయాలనే తీర్మానాన్ని ప్రవేశపెట్టి సీఎం రేవంత్ ప్రసంగించారు. "మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన నాయకుడు. ప్రధాని హోదాలో తెలంగాణకు రాష్ట్ర హోదా కల్పించారు. తెలంగాణతో ఆయన అనుబంధం విడదీయలేనిది. పార్లమెంటు ఉభయ సభల్లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందేలా చేసిన, రాష్ట్రానికి పురుడు పోసిన డాక్టర్‌గా మన్మోహన్ సింగ్‌ను తెలంగాణ సమాజం ఎప్పటికీ గుండెల్లో పెట్టుకుంటుంది" అని అన్నారు. ఆయనకు భారతరత్న ఇవ్వాలని కోరారు. తెలంగాణ ప్రజలకు సోనియా గాంధీ ఇచ్చిన మాటను పార్లమెంట్ ప్రక్రియ ద్వారా నెరవేర్చే బాధ్యత తీసుకున్న గొప్ప నాయకుడని కొనియాడారు. ఉద్యమాలను,- మిగతా2లో

# అమిత్ షా ఖబర్దార్

# సిపిఐ కుత్బుల్లాపూర్ మండల కమిటీ



సిపిఐ, సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని దేశ ప్రజలకు అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని షాపూర్ నగర్ లో నిరసన ర్యాలీ మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలి సిపిఎం జిల్లా కార్యదర్శి పి సత్యం సిపిఐ మండల కార్యదర్శి ఉమా మహేష్, కీలుకానీ లక్ష్మణ్ డిమాండ్ భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై తక్షణమే ఆయనను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని

# ప్రజావాణికి 72 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించారు

జిల్లాలో ప్రజల నుండి ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 72 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించారు.



# తెలంగాణ గుండెల్లో.. కలకాలం మన్మోహన్

-మొదటిపేజీ తరువాయి

ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని తెలంగాణ ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని, అటువంటి మహనీయుడికి నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలపడమే కాకుండా ఘనంగా నివాళి అర్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలంగాణ ప్రజలు సోనియా గాంధీకి ఎంత రుణపడి ఉంటారో.. మన్మోహన్ సింగ్‌కు కూడా అంతే రుణపడి ఉంటారని అన్నారు. "ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ (ఎల్‌పీజీ) విధానాలను తీసుకొచ్చి.. ప్రపంచ దేశాలతో మన దేశం పోటీ పడేలా తీర్చిదిద్దడంలో తెలంగాణ బిడ్డ పీవీ ప్రధానిగా ఉన్న సమయంలో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ వేసిన పునాదులే కారణం. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త ఆయన. ఆయన మరణం కుటుంబానికే కాదు.. దేశానికి, ప్రపంచానికే తీరని లోటు. నీతి, నిజాయతీ, నిబద్ధతలో ఎవరినైనా ఆదర్శంగా తీసుకోవాలంటే అది మన్మోహన్ సింగ్. దేశ ప్రధానిగా పదేళ్లపాటు పని చేసిన ఆయన ప్రజాస్వామ్య రక్షణ కోసం మాతో కలిసి ధర్నాలో కూర్చున్నారు. నాకు, ఉత్తమ్, కోమటిరెడ్డికి ఆ సంఘటన జీవితకాలం గుర్తుండిపోతుంది" అని వివరించారు. ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టి.. అనంతపురం, మహ బూబ్‌నగర్‌ల్లో ఆ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. రాజ్యాంగ నిర్మాతగా గొప్ప పరిపాలన అందించడానికి పునాది వేసిన అంబేడ్కర్ స్ఫూర్తిగా భూ సేకరణ చట్టంలో మార్పులు చేశారని, 2013 భూసేకరణ చట్టంలో గ్రామంలో ఉన్న వారందరికీ పరిహారం ఇచ్చేలా చేశారని గుర్తు చేశారు. అటవీ హక్కుల రక్షణ చట్టం-2006 వల్లే పోడు భూములకు పట్టాలిస్తున్నామని చెప్పారు.

### తెలంగాణకు మన్మోహన్ ఆశీస్సులు

"మన్మోహన్ మరణ వార్త విని.. ఢిల్లీ వెళ్లి ఆయన సతీమణిని కలిశాను. నివాళులర్పిస్తూ.. నేను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అని పరిచయం చేసుకున్నాను. అప్పుడు.. కూర్చో అని చెప్పి, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఇచ్చారు. ఆ రాష్ట్రాన్ని మీరు కష్టపడి అభివృద్ధి పథంవైపు నడిపించాలి. మన్మోహన్ సింగ్ ఆశీస్సులు తెలంగాణకు ఉంటాయని మన్మోహన్ సింగ్ సతీమణి చెప్పారు" అని సీఎం రేవంత్ వివరించారు. ఎన్నో విషయాల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ.. 140 కోట్ల మంది ప్రజలకు, అన్ని సంఘాలు, ఆర్‌ఎసఎస్ నుంచి ఆర్‌ఎసయూ వరకు, కమ్యూనిస్టుల నుంచి మిగతా అన్ని రాజకీయ పార్టీలు మన్మోహన్ సింగ్ విషయంలో ఏకాభిప్రాయం వ్యక్తం చేసే పరిస్థితి ఉందని చెప్పారు. క్లిష్టమైన పరిస్థితుల్లో ఆయన చతురతతో తెలంగాణ ఏర్పడిందని, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఆయన విగ్రహం పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.

### రాష్ట్రం ఉన్నంత వరకూ మన్మోహన్ పేరు: భట్టి

తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం మన్మోహన్ పేరు చిరస్థాయిగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దేశంలో మొట్టమొదటిసారి రైతు రుణమాఫీ చేశారని, రాష్ట్రంలో రెండు లక్షల రుణమాఫీ పథకానికి స్ఫూర్తి ఆయనేనని తెలిపారు. దేశ రాజకీయాల్లో మహోన్నత శిఖరాలకు ఎదిగి.. నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ ఏర్పాటు చేసిన పునాదులపై సమున్నత ఆర్థిక సౌధాన్ని మన్మోహన్ నిర్మించారని మంత్రి శ్రీధర్‌బాబు కొనియాడారు. మన్మోహన్ సింగ్ తన పదేళ్లకాలంలో 114 విలేకరుల సమావేశాలు పెట్టినా.. మౌన ప్రధానిగా మీడియా, విపక్షాలు ప్రచారం చేశాయని ఆక్షేపించారు. దేశంలో ప్రస్తుతం ఉన్న స్టార్ట్‌పలకు ఆయనే స్ఫూర్తి అని తెలిపారు. దేశంలో పేదల సంక్షేమం కోసం మైలురాయి లాంటి చట్టాలు తెచ్చిన ఘనత మన్మోహన్‌కే దక్కుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. భూ సేకరణ చట్టం, అటవీ హక్కుల చట్టం, ఉపాధి హామీ, ఆహార భద్రత, సమాచార హక్కు, విద్యా హక్కు వంటి చట్టాలతో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. మన్మోహన్ గొప్ప మానవతావాది, ఆర్థిక శిల్పి, దార్శనికుడని మంత్రి దామోదర రాజనర్సింహ కొనియాడారు. విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా దేశంలో ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకొచ్చారన్నారు. మన్మోహన్ మేథస్సు, ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల గురించి ఈరోజు ప్రపంచం మొత్తం మాట్లాడుకుంటోందని, 15వ లోక్‌సభలో ఆయనతో కలిసి పని చేయడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ మెట్రో, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నిధుల విడుదలలో ఆయన కృషి మరువలేనిదన్నారు. యువతకు స్ఫూర్తిగా, నిజాయితీకి నిలువుటద్దంగా ఉన్న మన్మోహన్ సింగ్ విగ్రహాలను అన్ని జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి కోరారు. ఢిల్లీలో చలి కాలంలో తాము పార్లమెంట్ ముందు ధర్నా చేస్తుంటే 90 ఏళ్ల వయసులో కూడా తమతోపాటు ఆయన కూర్చున్నారని. ఆనాటి ఫొటోను చూస్తే కన్నీళ్లు వచ్చాయని అన్నారు. ఐదు నెలల వయసులో తల్లిని కోల్పోయిన ఆయన అనేక కష్టాలు పడి ఉన్నత స్థానానికి చేరారని మంత్రి సీతక్క గుర్తు చేశారు. గొప్ప సంస్కరణల ద్వారా సంక్షేమానికి చట్టబద్ధత కల్పించారని, అందుకే ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. ఆకలి మనిషికి అతి పెద్ద శత్రువు అని గుర్తించి దాన్ని రూపుమాపేందుకు ఆహార భద్రత చట్టం తెచ్చారని, విద్యా హక్కు చట్టం తీసుకొచ్చి 30 వేల కొత్త పాఠశాలలు నిర్మించారని గుర్తు చేశారు.

### సంతాప దినాల్లో రాహుల్ న్యూ ఇయర్ సెలబ్రేషన్: ఏలేటి

మన్మోహన్‌కు నివాళులర్పించే క్రమంలో బీజేపీపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో కలకలం రేపాయి. "మన్మోహన్ మరణ వార్త తెలియగానే ప్రధాని మోదీ అక్కడికి వెళ్లారు. ఢిల్లీలో స్మారక చిహ్నం ఏర్పాటుపై నిర్ణయం ప్రకటించారు. తెలుగు బిడ్డ పీవీని పదేళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ గుర్తించలేదు. కానీ, ఆ పార్టీ ఇవ్వనంత గౌరవాన్ని భారత రత్న ప్రకటించి మోదీ ఇచ్చారు. ఆ కార్యక్రమానికి కూడా హాజరు కాకుండా సోనియా గాంధీ కక్ష పెట్టుకున్నారు. మన్మోహన్ మరణంతో దేశవ్యాప్తంగా సంతాప దినాలు ప్రకటిస్తే.. న్యూ ఇయర్ సంబరాల కోసం రాహుల్ గాంధీ వియత్నాం వెళ్లారు" అని వ్యాఖ్యానించారు. దాంతో మంత్రి శ్రీధర్‌బాబు కల్పించుకొని, సంతాప తీర్మానంలో రాజకీయాలు వద్దని హితవు పలికారు. అయినా ఏలేటి అవే వ్యాఖ్యలు చేయడంతో మంత్రి పొన్నం జోక్యం చేసుకొని నిజమైన ఆర్‌ఎసఎస్ కార్యకర్త కూడా ఈ విధంగా మాట్లాడరని, మధ్యలో పార్టీలోకి పోయిన వారు ప్రాధాన్యం కోసం ఈ విధంగా మాటాడుతున్నారని ఆక్షేపించారు. వివాదం మంచిది కాదని హితవు పలికారు. ఏలేటి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని అధికార పక్షం కోరగా.. తొలగిస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. దేశానికి గతి, గమనాన్ని నేర్పిన వ్యక్తి మన్మోహన్‌సింగ్ అని, ప్రపంచంలో భారత దేశం ఐదో ఆర్థిక వ్యవస్థగా మారడం వెనుక కీలక భూమిక పోషించారని సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు కొనియాడారు. సంతాప తీర్మానాల్లో ఇతర అంశాలను చేర్చడం సరికాదని, కేటీఆర్ హుందాతనంతో మాట్లాడారని ఏలేటికి పరోక్షంగా చురకలంటించారు. వివాదం చేయడానికి అనేక వేదికలున్నాయని హితవు పలికారు. కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మహేశ్వరం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, చార్మినార్ ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ తదితరులు మాట్లాడారు. అనంతరం మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలని శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. తర్వాత సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.

### ఆధునిక భారత్‌కు నిశ్శబ్ద రూపశిల్పి: కేటీఆర్

సంతాప తీర్మానానికి పూర్తిగా మద్దతు తెలుపుతూ.. మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలన్న తీర్మానానికి సంపూర్ణంగా మద్దతునిస్తున్నామని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. భారతరత్నకు మన్మోహన్ అర్హులని చెప్పారు. "ఆయన గొప్పతనం, సామర్థ్యం, తెలివితేటలను తొలుత గుర్తించింది తెలంగాణ బిడ్డ పీవీ నర్సింహారావు. ఆయనను ఆర్థిక మంత్రిగా నియమించారు. కేవలం 15 రోజులు మాత్రమే విదేశీ మారక నిల్వలు ఉన్న పరిస్థితి నుంచి ప్రపంచం మొత్తం ఆశ్చర్యపోయేలా దేశాన్ని పరిగెత్తించారు. అనవసరపు డాంబికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా.. 'సింపుల్ లివింగ్.. హై థింకింగ్'కు పర్యాయపదంగా జీవించారు. ఆయన ఆధునిక భారత నిశ్శబ్ద రూపశిల్పి అని కొనియాడారు. లాయల్టీ (విశ్వాసం) అనేది రాజకీయాల్లో అరుదైన పదం. కానీ, తనకు అండగా నిలబడ్డ కాంగ్రెస్ వెంట జీవితాంతం నిలబడ్డారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు కేసీఆర్ ఏడాదిన్నరపాటు మంత్రిగా పని చేశారు. అప్పట్లో కేసీఆర్‌కు ఇచ్చిన షిప్పింగ్ శాఖపై డీఎంకే అభ్యంతరం తెలిపింది. కేసీఆర్ ఒక్క క్షణం కూడా సంకోచించకుండా.. తెలంగాణ కోసమే వచ్చానంటూ ఆ శాఖను వెనక్కి ఇచ్చారు. అప్పుడు 'ఏ లక్ష్యం కోసం మీరు వచ్చారో ఆ లక్ష్యం ఫలించాలని మనసారా కోరుకుంటున్నాను' అని మన్మోహన్ అన్నారు" అని వివరించారు.

## న్యూ ఇయర్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

జరుగుతుంది.

3. బహిరంగ ప్రదేశాల్లో సౌండ్ బాక్స్ మరియు డిజె లను ఉపయోగించొద్దు.
4. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం.
5. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం.
6. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా0.
7. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.
8. మద్యం తాగి వాహనాలు నడపొద్దు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తాము.పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని డీఎస్పీ ప్రజలకు సూచించారు మరియు సంబంధిత పోలీస్ వారికి సహకరించగలరని తెలిపారు.జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నల్గొండ బహిరంగ సభకి బయలుదేరిన సిపిఐ నాయకులు



సంగారెడ్డి ,డిసెంబర్ 30 ,ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీశత వార్షికోత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం సదాశివపేట ,నారాయణఖేడ్ వివిధ ప్రాంతాల నుండి సిపిఐ పార్టీ నాయకులు భారీ ఎత్తున నల్గొండ బహిరంగ సభకి బయలు దేరారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేదల పార్టీ అని వంద సంవత్సరాల నుండి బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పైన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ అధికారం కోసం కాకుండా ప్రజల కోసం పాటుపడిన పార్టీ సిపిఐ పార్టీ అని కొని యాడారు. ఈ రోజుల్లో అధికారం లేకపోతే భూస్థాపితం అయ్యే పార్టీలు ఎన్ని ఉన్నా ఈరోజు అధికారం లేకున్నా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అండగా ఉండే ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్, దత్తు రెడ్డి కౌన్సిల్ సభ్యులు చిరంజీవి, పుప్పాల అశోక్, సిహెచ్ అశోక్, రాము, సంజీవ్, ప్రశాంత్ తదితరులు బహిరంగ సభకి బయలుదేరారు.

## DPM లకు, APMలకు, CCలకు ఉపవిధులు నిబంధనలు Byelaw గురించి సమావేశం





సంగారెడ్డి ,డిసెంబర్ 30, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

CEO, SERP గారి ఆదేశానుసారం జిల్లా మహిళా సమాఖ్యలో DPMలకు, APMలకు, CCలకు ఉపవిధులు నిబంధనలు (Byelaw) గురించి ఈ సోమవారం రోజు DRDO, ఎం.జ్యోతి ముఖ్య అతిదిగా విచ్చేసి IB కార్యక్రమాలపై గ్రామ సంఘం, మండల సమాఖ్య, జిల్లా సమాఖ్యల కొత్త ఉపవిధులను (byelaw)లో బాగంగా గ్రామ సంఘాల రిజిస్ట్రేషన్ మరియు గ్రామ సంఘాల పొదుపులు, వాటాదానంపై వివరించారు మరియు అన్నీ సమాఖ్యలు పాలకవర్గ విధులను వివరించడం జరిగింది అన్నీ సమాఖ్యలు అంతర్గత మరియు బహిర్గత ఆడిట్ లను నిర్వహించుకొని శాస్త్రాత్మక బాధ్యతలను నెరవేర్చుకోవాలని, చిన్న సంఘ స్థాయి నుండి జిల్లా సమాఖ్య వరకు నాయకత్వ మార్పిడి , మార్చి 2025 లోపు చేసుకొని నూతన పతాధికారుల ఆధ్వర్యంలో సక్రమంగా సమావేశాలు నిర్వహించ కుంటూ ఆర్థికంగా ప్రతి సభ్యురాలు కోటీశ్వరాలి గా మరేటట్టు చూడాలని సూచించినారు ఇట్టి కార్యకరమలో Addl DRDO కోట జంగా రెడ్డి, అందరూ DPMలు, అందరూ APMలు అందరూ CCలు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు తాడిబోయిన రామస్వామి

శేరిలింగంపల్లి, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):



మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగు తుంది. దీనిలో భాగంగా సోమవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నేతాజీ నగర్ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ. పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది.పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగిం చేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశు భ్రతగా ఉంటాయి.గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి.ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది.ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో తాటిచర్ల వరలక్ష్మి, శ్రీమతి అనూషా జడ్జీలుగా వ్యవహ రించారు. ఈ పోటీలలో 25మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు కుమారి,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటా మెమోరియల్ అవార్డు అందుకున్న బేరి రామచంద్ర యాదవ్

శేరిలింగంపల్లి,డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):

భారతీయ పారిశ్రామిక దిగ్గజం సేవ మూర్తి భరతమాత ముద్దుబిడ్డ స్వర్గీయ రతన్ టాటా ని స్మరించుకొని అందించిన రతన్ టాటా మెమోరియల్ అవార్డు అందుకున్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఫిలిం ప్రొడ్యూసర్ బాబ్జి, సినీ హీరో శ్రీచరణ్, ఎంతోమంది పారిశ్రామిక వేత్తలు, పాత్రి కేయులు, సామాజిక సేవామూర్తులు, మానవ తావాదులు, టాటా వీరాభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భారతదేశంలో మొట్ట మొదటి సారిగా హైదరాబాద్ నుండి ప్రారంభం కావడం యావత్ తెలుగు ప్రజలందరూ గర్వించదగ్గ విషయమని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన తెలంగాణ ఎడిటర్ దేవులపల్లి అమర్, హైడ్రా పిఆర్ఓ వేణుగోపాల్ నాయుడు విచ్చేసి వివిధ రంగాలలో తమ సేవలు అందిస్తున్న సేవా తత్పరులను రతన్ టాటా మెమోరియల్ అవార్డుతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రతన్ టాటా మెమోరియల్ అవార్డు అందుకున్న వారిలో బేరి రామచందర్ యాదవ్,హీరో



హెూమ్ ఫుడ్ సంస్థ తరపున పి విజయ వర్మ, పారిశ్రామికవేత్త దంగేటి సత్యనారాయణ, దొరబాబు, గ్రామీణ నేచురల్స్ ప్రొప్రైటర్ రాజుగారు, తిక్క రెడ్డి విష్ణుమూర్తి, మోడ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ శ్రీనివాస్, సైన్స్ సొల్యూషన్స్ ఫౌండర్ మృత్యుంజయ గౌడ్, సినీ నటుడు చరణ్ నాయుడు, రమేష్, ఎంతోమంది చిరు వ్యాపారులు అవార్డులు తీసుకున్నారు. అనం తరం రతన్ టాటా మెమోరియల్ అవార్డు అందుకున్న వీరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ప్రతి పారిశ్రామిక వాడల్లో ప్రధానమైన మార్కెట్ యార్డ్లలో రతన్ టాటా విగ్రహాలను నెలకొల్పాలని కోరారు.

## ప్రజావాణికి 72 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించారు

సంగారెడ్డి, డిసెంబర్ 30:



జిల్లాలో ప్రజల నుండి ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 72 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, ప్రజల సమస్యల్ని ప్రభావవంతంగా పరిష్కరించటమే ప్రభుత్వ అధికారుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు సకాలంలో న్యాయం పొందేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా మారిందని పేర్కొన్నారు. అందిన దరఖాస్తులన్నింటినీ తక్షణమే పరిశీలించి, సంబంధిత అధికారులు సత్వర పరిష్కారం అందించవలసిందిగా సూచించారు. ప్రజల న్యాయమైన అభ్యర్థనలు, ప్రభుత్వ పరిపాలనలో మరింత పారదర్శకత తీసుకురావడంలో ప్రజావాణి కీలకమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ రోజు కార్యక్రమంలో అందిన దరఖాస్తుల సంఖ్య 72 కాగా, వాటి లో రెవిన్యూ శాఖ: 24,సర్వే మరియు ల్యాండ్ రికార్డు: 09,పంచాయతీ రాజ్ శాఖ: 09,డిఆర్డిఓ (గ్రామీణ అభివృద్ధి): 07,మునిసిపల్: 04, వివిధ సంక్షేమ శాఖలు: 09, ఇతర శాఖలు:10 దరఖాస్తుల స్వరూపం అందాయని పేర్కొన్నారు. ప్రజల ప్రధాన సమస్యల పై అధికారులు దృష్టి సారించి సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సిబ్బంది ప్రజల వినతుల స్వీకరణ, సమస్యల నమోదు ప్రక్రియను సజావుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డి.ఆర్.ఓ పద్మజ రాణి, ఆర్.డి.ఓ రవీందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో సంపూర్ణ ఉత్తీర్ణత సాధించాలి: రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి, డిసెంబర్30 (ప్రజాజ్యోతి):**



శేరిలింగంపల్లి నియోజకవర్గం సందయ్య మెమోరియల్ ట్రస్ట్ సేవలు సద్వి నియోగపరచుకొని సంపూర్ణ ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థినీ, విద్యార్థులను కోరిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్. సోమవారం లింగంపల్లి డివిజన్, లింగంపల్లి గ్రామం మసీద్ బండ గ్రామంలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో సందయ్య మెమోరియల్ ట్రస్ట్,ఆర్.కే. వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో 300లకు పైగా పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు రేపు జరగబోయే పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేపడుతున్నామని పేద, మధ్య తరగతి విద్యార్థిని, విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే మోడల్ పేపర్ తయారు చేయించి ఎవరైతే చదువులో వెనుకబడి ఉన్నారో వారికి ఈ స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు, విద్యార్థులంతా ఈ మెటీరియల్‌ను చక్కగా వినియోగించుకొని మంచి మార్కులు సాధించి మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు,ట్రస్టు నిర్వాహకులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని విద్యార్థులకు సూచించారు ,ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటేస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, రమేష్, శ్రీనివాస్ ,ఆకుల లక్ష్మణ్, మారం వెంకట్, రాజేష్ కిషోర్, రవికాంత్, కుమార్, అరుణ్, సాయి, క్రాంతి, మహేష్, విజయ్, పద్మ, విజయలక్ష్మి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా ఖబర్దార్ సిపిఐ కుత్బుల్లాపూర్ మండల కమిటీ

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 30(ప్రజా జ్యోతి )**




సిపిఐ, సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని దేశ ప్రజలకు అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని షాపూర్ నగర్ లో నిరసన ర్యాలీ మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకోవాలి సిపిఎం జిల్లా కార్యదర్శి పి సత్యం సిపిఐ మండల కార్యదర్శి ఉమా మహేష్, కీలుకానీ లక్ష్మణ్ డిమాండ్ భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై తక్షణమే ఆయనను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు అమిత్ షా ఖబడ్దార్ భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం మతోన్మాదం నశించాలి అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి సత్యం సిపిఐ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఉమా మహేష్ పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన స్వరంతో మాట్లాడడం తన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని మరియు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు తక్షణమే అతన్ని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలన్నారు భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవలసిన బాధ్యత ఈ దేశ పౌరులపై ఉందని భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు హిందుత్వ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు అమిత్ షా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలు మతతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన లేదని ఇది మరోసారి రుజువయిందన్నారు ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం లౌకికత్వాన్ని హరించేలాగా ఉన్నాయని మతోన్మాదుల నుండి దేశానికి ప్రమాదం పొంచి ఉందని అమిత్ షా ఈవిద్వేషాలకు కారకుడని విమర్శించారు. తక్షణమే అమిత్ షా ను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని చేసే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు రావుల స్వాతి, ఈ, దేవదానం డి, కరుణాకర్ కే శీను తిమ్మప్ప, భాష సిపిఐ మండల నాయకులు నరసింహరెడ్డి,రాము చంద్రకాంత్, బోనాల కనకయ్య, గుర్రప్ప, సుంకి రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వభూమి అని తెలిసికూడా కబ్జాను అరికట్టకపోవడం దారుణం

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 30(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం జోన్ జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప షాపింగ్ కాంప్లెక్స్ కోసం ప్రస్తుతం రేషన్ షాప్ వద్ద స్థలం కేటాయిస్తే అది నేడు అధికారులకు తెలిసి కూడా కబ్జా చేస్తుంటే అధికారులు కబ్జాను అరికట్టకుండా పైకి కబ్జాదారులకు పట్టా ఉంది కాబట్టి కట్టుకుంటున్నారు అని సమాధానం ఇవ్వడం దారుణమని అన్నారు.అధికారులు అది వాస్తవంగా ప్రభుత్వస్థలమే కాని సదరు కబ్జాదారులు జి ఓ58 ప్రకారం వారికి 348/1 సర్వే నంబర్లో వారికి పట్టా ఉందని కాబట్టి వాళ్లు కట్టుకుంటున్నారని అనడం కబ్జాలను నివారించకుండా కబ్జాదారులకు పరోక్షంగా మద్దతు ఇవ్వడమేనని అలా అంటే పట్టాలు ఉండి స్థలం లేని ప్రజలు చాలామంది ఉన్నారని వాళ్లు కూడా అలాగే కబ్జాచేసుకుంటే ఊరుకుంటారా అని ప్రశ్నించడం జరిగింది. అసలు ముందుగా అక్కడ ఒక రూమ్ మాత్రమే ఉందని నేడు మొత్తం స్థలం మాదే అంటూ కబ్జాకు పాల్పడుతున్నారని అన్నారు. ఇదే స్థలం పై గత నెలలో ఆర్ ఐ ఆ స్థలం లో నిర్మాణాలను అడ్డుకొని ,మళ్ళీ నేడు అడ్డుకోకపోవడం దారుణమని అన్నారు. కనీసం ఆ పట్టా నిజమైనదా కాదా అనేది కూడా తెలుసుకోకుండా కబ్జాదారులకు సహకరించడం పై పెచ్చు మునిసిపల్ అధికారులు పెర్మిషన్ ఇచ్చారు అని అనడం అందరు అధికారులు కబ్జాలకు ప్రోత్సాహిస్తుందనే అభిప్రాయం ప్రజలో ఉందని ఆ అభిప్రాయం పోవాలంటే ముందుగా ఆ పట్టా అసలుదా కాదా అనేది తేల్చేంతవరకు కట్టడాన్ని ఆపివెయ్యాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వచ్చే ప్రజావాణిలో కలెక్టరకు,హైడ్రా కమీషనర్ కు పిర్యాదుచేస్తామని అక్కడ ప్రజలకు ఉపయోగపడేవిదంగా ఉండేలా ఏర్పాటు కావడానికి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# మల్లంపేట్ లో పోలీసులు వెహికిల్ చెకింగ్..



**మల్లంపేట్,డిసెంబర్ 30( ప్రజా జ్యోతి):**

దుండిగల్ మున్సిపాలిటీ పరిది లో గల మల్లంపేట్ లో సోమవారం రోజున జీడిమెట్ల బి.శ్రీనివాస్ సి. ఐ ఆధ్వర్యం లో వెహికిల్ చెకింగ్ చేశారు. సి. ఐ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ వెహికిల్ వెంట వెహికిల్ కు సంబంధించిన సరి అయిన ధ్రువ పత్రాలు, వాహన దారుడికి లైసెన్స్,అలాగే హెల్మెట్ దరించి డ్రైవింగ్ చేయాలన్నారు.అందరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించినట్లయితే ప్రమాదాలు జరిగే చాన్స్ తక్కువ ఉంటాయని అన్నారు.మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ,నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణం లో జరుపు కోవాలని కోరుతున్నాను అని అన్నారు. ముఖ్యంగా ఉదయం11.30 వరకు హెవీ వెహికిల్ లారీ గానీ, టిప్పర్ గాని రాకుండా ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూస్తున్నాం అని అన్నారు.ఈ వెహికిల్ చెకింగ్ లో ఏ. ఎస్. ఐ.నారాయణ రావు,నవీన్ గౌడ్,వెంకటేష్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా వడ్డెర సంఘం జనరల్ సెక్రెటరీ గుంజ శ్రీనివాస్ ఆధ్వర్యం

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కలిసిన వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 30(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని గాజులరామరాం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి పది జిల్లాలు తిరిగి తన సంఘం తన జాతి అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తెలపడం జరిగింది.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ 2006వ సంవత్సరంలో తన తల్లి కీ"శే కూన మహాలక్ష్మి పేరు మీదుగా వడ్డెర పేద ప్రజల గృహ నిర్మాణం కోసం ఉచిత పట్టాలు పంపిణీ చేశానని...అలాగే అధికారంలో ఉన్నా లేకున్నా పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని.. అన్ని కులాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్, జాతీయ యువజన అధ్యక్షులు రమేష్ ముంజల్కర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రమ, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు సాతాల గోపాల్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నగేష్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొంత చిరంజీవి, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా యువజన అధ్యక్షులు ఎస్ మురళి, జిహెచ్ఎంసి ప్రధాన కార్యదర్శి చిన్న మరియు నియోజకవర్గ వడ్డెర కులస్తులు తదితరులు పాల్గొన్నారు

# న్యూ ఇయర్ వద్దు ఉగాది ముద్దు

- విదేశీ వ్యామోహంలో యువత చెడిపోవద్దు
- తెలంగాణ రాష్ట్ర గోరక్ష దళ్ మెంబర్ రాఘవేందర్

చేవెళ్ల డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):



న్యూ ఇయర్ వద్దు ఉగాది పండుగ ముద్దు అని యువత విదేశీ వ్యామోహంలో పడి చెడిపోవద్దని తెలంగాణ రాష్ట్ర గోరక్ష దళ్ సభ్యుడు రాఘవేందర్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాస్త్రీయంగా, విజ్ఞానంగా, సనాతనంగా మన దేశ సంస్కృతి సంప్రదాయలను, పద్ధతులను వదిలేసి అశాస్త్రీయతకు ఆధారమైన విదేశీ పద్ధతులకు యువత అలవాటు పడుతున్నారన్నారు. ఆంగ్ల సంవత్సరం డిసెంబర్ 31వచ్చిందంటే యువత పబ్బుల్లో, ఫాం హౌస్ లో అర్ధరాత్రి వరకు మద్యం మత్తులో మునిగి తేలుతూ ఇతర చెడు వ్యసనాలకు బానిసలై తల్లిదండ్రులకు చెడ్డ పేరు తెస్తున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలలకు గురై తల్లిదండ్రులకు తీరని వేదన కలిగిస్తున్నారని చెప్పారు. మనది కాని ఈ సంస్కృతి మన ప్రాణాల మీదికి తెస్తుందని దీనిని వీడాలన్నారు. ప్రకృతి సహజంగా మానవభివృద్ధికి ఆధారంగా ఉన్న మన ఉగాది పండుగ నూతన సంవత్సరంలాగ జరుపుకోవాలని సూచించారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చెయ్యాలి

- వామపక్ష పార్టీలు సీపీఎం, సీపీఐ డిమాండ్...



బాలానగర్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం పరిధి, బాలానగర్ మండలం లోని శ్రీ శ్రీ నగర్ మెయిన్ రోడ్ లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బలాపురం రాజశేఖర్, సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ,సీపీఎం కూకట్ పల్లి కార్యదర్శి ఎం. శంకర్ లు పులా మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను కేంద్ర మంత్రి పదవి నుంచి భర్తఫ్ చెయ్యాలని అన్నారు. పీడిత వర్గాల ప్రజలకోసం తన జీవితాన్ని త్యాగం చేసిన అంబెద్కర్ ను తను రాసిన రాజ్యాంగ విలువలతో కేంద్ర మంత్రి పదవి అనుభవిస్తు అదే పార్లమెంట్ సాక్షిగా అంబెద్కర్ ని హేళన చెయ్యడం అంటే రాజ్యాంగ విలువలను హేళన చెయ్యడమే అని ప్రశ్నించారు. బ్రాహ్మణ ఆధిపత్య భావజాల అవశేషాలను సతిసహగమనం లాంటి భావజాలాన్ని బలపర్చడమే బీజేపీ విధానాం అని అన్నారు. రాజ్యాంగాన్ని తీసేసి ఆ స్థానంలో బ్రాహ్మణ ఆధిపత్య బావా జాలం అయినా మనువాదాన్ని తీసుకురావాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తులు చూస్తున్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు చారి, పి.శంకర్,నర్సింహా, రాములు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కార్పొరేటర్ గా ఉన్నావ్...

- ఆనాడు అభివృద్ధిపై ఎందుకు ప్రశ్నించలేదు...
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అభివృద్ధిపై వినతి పత్రాలు ఇస్తావా
- అక్రమ నిర్మాణాలు చేపడుతూ అభివృద్ధిపై ప్రశ్నిస్తావా
- టిడిపిలో ఉండి ఎన్టీఆర్ మనవరాలని వెన్నుపోటు పొడిచావు....
- లోపాయికారిగా బిఆర్ఎస్ కు ఓట్లు వేయించిన చరిత్ర కార్పొరేటర్ మందాడిది...



కూకట్ పల్లి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :

అభివృద్ధిపై అధికారులకు వినతిపత్రం సమర్పిస్తున్న కెపిహెచ్బి (114) డివిజన్ కార్పొరేటర్ బిఆర్ఎస్ సమయంలో అభివృద్ధిపై ఎందుకు ప్రశ్నించలేదని తమ్మినేని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. తెలుగుదేశం కార్పొరేటర్ గా గెలుపొంది 2018 సార్వత్రిక ఎన్నికల్లో మహా కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన నందమూరి సుహాసిని కి మోసం చేసింది మందడి శ్రీనివాసరావు కాదా అని ప్రశ్నించారు. లోపాయికారికంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో చేతులు కలిపి ఆమెను ఓడించడంలో ప్రధాన పాత్ర పోషించారు. దాంతో నందమూరి సుహాసిని కి సమాధానం చెప్పలేక మందడి శ్రీనివాసరావును ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బిఆర్ఎస్ పార్టీలోకి తీసుకొని టికెట్ ఇచ్చి కార్పొరేటర్ గా గెలిపించుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. పిడికిటి గోపాల్ చౌదరి స్థానిక కార్పొరేటర్ గా ఉంటూ హౌసింగ్ బోర్డ్ కు చెందిన స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టి అపార్ట్మెంట్ ఫ్లాట్స్ విక్రయించారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 100% అభివృద్ధి పనులు పూర్తయ్యాయని ప్రకటనలు ఇచ్చిన మీరు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సమస్యలు గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. హౌసింగ్ బోర్డు ప్రభుత్వ స్థలంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు నిర్మించిన అక్రమ నిర్మాణం గురించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రజాప్రతినిధి ఏకంగా హౌసింగ్ బోర్డ్ స్థలం కబ్జా చేసి అక్రమ నిర్మాణం నిర్మించడం అంటే కంచె చేనును మేసిన చందంగా ఉందన్నారు. దమ్ముంటే మందడి శ్రీనివాసరావు హౌసింగ్ బోర్డ్ ప్రభుత్వ స్థలం కబ్జా చేయలేదా? ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. భవిష్యత్తులో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆక్రమణలు ప్రజల ముందు పెడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి బ్లాకు అధ్యక్షురాలు సంధ్య, ఏఎంసీ డైరెక్టర్ కోకిలగడ్డ ఫణి కుమార్, డివిజన్ అధ్యక్షురాలు రజిత, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు డి రంగస్వామి, పొన్నం సాయి తేజ, మహిళ నాయకురాలు థర్డ్ ఫేస్ రేణుక, ఫోర్త్ ఫేస్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పోరాడుతా...

- కార్మికునికి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు ఇప్పించిన
- కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...




కూకట్ పల్లి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :

కార్మికులకు ఏ సమస్య వచ్చినా ముందుండి వారి సమస్య పరిష్కారానికి పోరాడుతానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "రంకో మెటల్స్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో విశ్వకర్మ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు. కొన్ని అనువార్య కారణాలవల్ల, కంపెనీ యజమాన్యం కార్మికుడు విశ్వకర్మ నీ తీసివేయడం జరిగింది. విశ్వకర్మ అనే కార్మికుడి కి గ్రాడ్యుయేట్ డబ్బులు 46, వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి విసుగు చెందిన కార్మికుడు తమకు తెలిసిన కార్మిక మిత్రుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడు విశ్వకర్మ కి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు 46,000/- వేల రూపాయలు ఇప్పించాడు. కార్మికుడు విశ్వకర్మ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు...

- నేరాలకు దూరంగా ఉన్నవారిపై రౌడీ షీట్ ఎత్తివేస్తాం...
- బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకి ఏసీపీ హనుమంతరావు కౌన్సెలింగ్...



బాలానగర్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు సోమవారం బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు కౌన్సెలింగ్ ఇచ్చారు. రానున్న నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకొని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 12 మంది రౌడీషీటర్లకు, సస్పెక్ట్ రౌడీ షీటర్లకు సోమవారం బాలానగర్ ఏసీపీ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వీరిపై పోలీసు నిఘా కూడా ఉందని పేర్కొన్నారు. వచ్చే నూతన సంవత్సర వేడుకలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, అంతేకాక జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. నేరాలకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తన కలిగి ఉండే వారిపై షీట్ ఏతివేస్తామని ఆఫర్ ఇచ్చారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మారండని రౌడీ షీటర్లకు ఏసీపీ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఐ సుభాష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి... నిర్లక్ష్యం చేయకూడదు....

**- ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్...**

**బాలానగర్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :**

ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ ఆరోగ్యపరమైన చెకప్ చేయించుకోవాలని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. ఫతేనగర్ డివిజన్ ఇందిరాగాంధీ పురంలో రాయి ఆఫ్ జాయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన మెగా హెల్త్ క్యాంప్ ను కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ హెల్త్ క్యాంప్ లో దాదాపు 200 మంది ప్రజలు తమ యొక్క బీపీని, షుగర్, క్రియాటిన్ టెస్ట్ ని చేపించుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ పేద ప్రజలు 100, 200 రూపాయల కొరకు వారి యొక్క ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారని అన్నారు. హెల్త్ క్యాంపులు పెట్టడం ద్వారా ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్న పేద ప్రజలకు నెల నెలకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని, నిర్వాహకులు చెప్పడంతో వారిని కార్పొరేటర్ అభినంది



ంచారు. ప్రతి ఒక్కరు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జాకీర్ ఇందిరా గాంధీ పురం నాయకులు గౌస్ అన్వర్ శౌకత్ కైసర్ అస్మాత్ అఫ్జల్ బద్రి శంకర్ ఉదయ్ ముదిరాజ్ లల్లు పాల్గొన్నారు.

# షాపులను తొలగించొద్దని మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేసిన ఆర్జీకే నాయకులు,చిరు వ్యాపారులు

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 30(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహకల్ప సముదాయానికిసంబంధించిన సంక్షేమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో చిరు వ్యాపారులు తమ జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న వ్యాపార షాపులను తొలగించొద్దని సోమవారం గాజులరామారం సర్కిల్ మున్సిపల్ అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత 13 సంవత్సరాలుగా రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కుటుంబాల నిరుపేదలు రాజీవ్ గృహకల్ప స్థలం సర్వేనెంబర్ 348/1 లో వార్డ్ కార్యాలయం పక్కన, మసీదుకు ఎదురుగా గల స్థలంలో తమ జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపార షాపులను (డబ్బాలు) ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నా మన్నారు. కాని ప్రస్తుతం జిహెచ్ఎంసి అధికారులు తమ షాపులను తొలగించి ప్రహరీ గోడ నిర్మించే ప్రయత్నం చేస్తున్నందున అట్టి పనులను వెంటనే నిలిపివేసి అట్టి స్థలాలను తమకే చెందేవిధంగా కేటాయించి తమ చిరు వ్యాపారాలను యథావిధిగా కొనసాగించుకుని తమ జీవనాన్ని కొనసాగించుకునే విధంగా మునిసిపల్ అధికారులు సహకరించాలని, లేదంటే తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంటుందని వినతి



పత్రంలో కోరినట్లు తెలిపారు. అందుకు మున్సిపల్ అధికారులు సాను కూలంగా స్పందించి తప్పకుండా చిరువ్యాపారుల కు న్యాయం జరిగే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీకే నాయకులు, సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు గార్లపాటి ప్రభాకర్, ధర్మారపు అంజయ్య, చిరు వ్యాపారులు భాన్సాద్ వెంకటేష్, నాగ భూషణం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోజువారీ ఆహారంలో మిల్లెట్స్ చేర్చడం వల్ల కలిగే అనేక ఆరోగ్య ప్రయోజనాలను వివరించిన

**- పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఖాదర్ వాలి**

**శంకర్ పల్లి 30 డిసెంబర్( ప్రజా జ్యోతి)**

శంకర్పల్లి మండల పరిధిలోని దొంతన్ పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని ఇక్ఫాయ్ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ లోని సెంటర్ ఫర్ ఉమెన్ డెవలప్మెంట్ మరియు క్లబ్ ఐనా కలిసి, ఐబీఎస్ ఆడిటోరియంలో సోమవారం నాడు "మిల్లెట్స్: ఆధునిక ఆరోగ్యం కోసం తెలివైన ఎంపిక" అనే ఆసక్తికరమైన గెస్ట్ లెక్చర్‌ను నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా మిల్లెట్ మాన్ ఆఫ్ ఇండియా గా ప్రసిద్ధి చెందిన మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. ఖాదర్ వాలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ఖాదర్ వాలి మాట్లాడుతూ మిల్లెట్స్‌ను రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల కలిగే అనేక ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. పోషకాలు అధికంగా ఉన్న ఈ



పురాతన ధాన్యాలు డయాబెటిస్, ఊబకాయం, గుండె సంబంధిత వ్యాధులు వంటి ఆధునిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో ఎంతగానో సహాయపడతాయని తెలియజేశారు. అదేవిధంగా, సంప్రదాయ ధాన్యాల కంటే తక్కువ వనరులు అవసరం చేసే మిల్లెట్స్ సాగు పర్యావరణానికి ఎంత సుస్థిరమో వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రఖ్యాత ఫిజియోథెరపిస్ట్ మరియు యోగా థెరపిస్ట్ డా. పి. విజయ కుమార్ సమన్వయం చేశారు, వీరి నైపుణ్యం మిల్లెట్స్‌తో కలిగే సమగ్ర ఆరోగ్య ప్రయోజనాలపై విలువైన అభిప్రాయాలను అందించింది. కార్యక్రమానికి హాజరైన వారిలో విద్యార్థులు, అధ్యాపకులు, అగ్రగణ్య సిబ్బంది మరియు అన్ని విభాగాల ప్రతినిధులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ డా. ఎల్. ఎస్. గణేశ్ మరియు రిజిస్ట్రార్ డా.ఎస్. విజయలక్ష్మి విచ్చేసి, ఈ కార్యక్రమానికి మరింత ప్రాముఖ్యతను చేకూర్చారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడంలో మరియు పర్యావరణ పరిరక్షణలో మిల్లెట్స్ పాత్రను ఈ చర్చ చక్కగా తెలియజేసింది. ఇంటరాక్టివ్ ప్రశ్నలు-సమాధానాలు సెషన్‌తో ఈ లెక్చర్ ముగిసింది, దీని ద్వారా ప్రేక్షకులు మిల్లెట్స్‌ను తమ రోజువారీ జీవనంలో చేర్చే ప్రేరణ పొందారు.

## మోడ్రన్ దోబీ ఘాట్ నిర్మాణ పనులను త్వరితగతిన

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కె పి హెచ్ బి కాలనీ రోడ్ నెంబర్ వన్ లో ఉన్న దోబిఘాట్ ని కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దోబిఘాట్‌ను అత్యాధునిక హంగు లతో మోడ్రన్ దోబిఘాట్ గా తీర్చిదిద్దేందుకు తలపెట్టిన పనుల ను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని, నాయి బ్రాహ్మణ సంఘ భవనం అభివృద్ధి నిర్మాణ పనులను మరియు నాలా (రిటైనింగ్ వాల్) ప్రహరీ గోడ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి అధికారులు డిఈ శంకర్, ఏఈ శ్రీనివాస్, రజక సంఘం సభ్యులు, నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సామాజిక అవగాహన పెంపొందించుకోవాలి

**- యాచారం జడ్పీ హైస్కూల్ హెచ్ఎం నరసింహ**

**పోటీ పరీక్షలలో సాంఘీక శాస్త్రం కీలకం: మహిపాల్ రెడ్డి**



**యాచారం, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి) :**

విద్యార్థులు సామాజిక అవగాహన కలిగి ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని హెచ్ఎం నరసింహ అన్నారు. స్థానిక యాచారం జెడ్పీ హైస్కూల్లో సోషల్ టీచర్లు భోజయ్య వెంకటరెడ్డి సమన్వయంతో అన్ని జెడ్పి హైస్కూల్ల విద్యార్థులకు మూడు విభాగాల్లో సోమవారం మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో ప్రథమ స్థానంలో మేడిపల్లి నక్కర్త విద్యార్థి ఉష శ్రీ, ద్వితీయ స్థానంలో యాచారం ఉన్నత పాఠశాల విద్యార్థి సాయి ప్రణీత్ తృతీయ స్థానంలో నందివనపర్తి ఉన్నత పాఠశాల విద్యార్థినీ హారికలు నిలవగా తెలుగు మీడియం విభాగంలో ప్రథమ ద్వితీయ స్థానాల్లో కుర్మిద్ద విద్యార్థులు శ్రీనాథ్, శ్రీజ తృతీయ స్థానంలో గునగల్ ఉన్నత పాఠశాల విద్యార్థి అనిల్‌లు గెలుపొందగా రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో గున్గల్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు నిఖిత, భానుప్రసాద్ హేమంత్ లు నిలిచారు. సామాజిక చైతన్యం లేకపోవడం వల్లే సమాజంలో ఎన్నో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వాటిపట్ల విద్యార్థులు సామాజిక విలువలు కలిగి ఉండాలని హెచ్ఎం నరసింహ అన్నారు. అనంతరం సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షులు మహిపాల్ రెడ్డి మాట్లాడారు. పోటీ పరీక్షలలో రాణించాలంటే సాంఘీక శాస్త్రంపై మంచి పట్టు ఉండాల న్నారు. మండల స్థాయిలో గెలుపొందిన విజేతలు వచ్చే నెల 4న సాహెబ్ నగర్ లో జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ ఉంటుందని సోషల్ ఫోరం మండల సమన్వయకర్త కలకొండ బోజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు జగన్ మోహన్ రెడ్డి, కిషన్, శ్రీనివాస్, పాండు నాయక్, రాజు, పద్మలత, లావణ్య పాల్గొన్నారు.

## హయత్ నగర్ లో రేషన్ బియ్యంతో వ్యాపారం చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)**



ప్రభుత్వం పేద ప్రజల కోసం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యంతో ఓ వ్యక్తి వ్యాపారం చేస్తూ పోలీసు లకు అడ్డంగా దొరికిపోయిన సం ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ జాతీయ రహదారి హయత్ నగర్ లోని సూర్య నగర్ కాలనీ కమాన్ ముందు సుమారు ఉదయం 11 గంటల ప్రాంతంలో ఎస్.ఐ.పి కే.వెంకట్ రెడ్డి వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో సూర్య నగర్ కాలనీ నుండి హైవే రోడ్డు వైపు అనుమానాస్పదంగా వస్తున్న మహేంద్ర జీతో గూడ్స్ ఆటో( టీఎస్ 08 యు ఏ 6212) ఆటోను ఆపి తనిఖీ నిర్వహించగా అందులో సుమారు ఐదు క్వింటాళ్ల ( 11 బస్తాలు ) రేషన్ బియ్యం ఉండడాన్ని ఎస్సై గమనించారు. పోలీసులు అతడి తో పాటుగా రేషన్ బియ్యం ఉన్న ఆటోను పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా యాదాద్రి భువనగిరి జిల్లా పాచర్ల బోడు తండా కు చెంది ప్రస్తుతం హయత్ నగర్ లోని వినాయక నగర్ కాలనీకి చెందిన డ్రైవర్ జాట్రోతు కుమార్ గా తెలిసింది.రేషన్ దుకాణాల నుండి బియ్యాన్ని పొందే పేదల నుండి కిలో 15 రూపాయల చొప్పున కొనుగోలు చేసి వనస్థలిపురంలో ఉండే నెహ్రూ అనే వ్యక్తికి 19 రూపాయలకు అమ్మి వ్యాపారం చేస్తున్నాడని తమ విచారణలో ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు. రేషన్ బియ్యం తో వ్యాపారం చేస్తున్న జాట్రోతు కుమార్ తోపాటుగా నెహ్రూపై కేసు నమోదు చేయడం జరిగిందని ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తెలిపారు.

## శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ అగస్త్య శ్రీ భవన్ 3 క్యాంపస్ లో యాన్యువల్ డే సెలబ్రేషన్..



**కుత్బుల్లాపూర్,డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):**

భౌరంపేట్ లో గల శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ అగస్త్య శ్రీ భవన్3. క్యాంపస్ లో యాన్యువల్ డే సెలబ్రేషన్ సోమవారం రోజున ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎగ్జిక్యూటివ్ డీన్ సురేంద్రబాబు స్టూడెంట్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ.. చదువుపై ఫోకస్ పెట్టాలని,మీరంతా బై.పి. సి వాళ్ళ కాబట్టి నీట్ లో 500 మార్కులు వస్తె ఖచ్చితంగా యం. బి. బి.యస్ లో సీటు వస్తుందని అన్నారు. ఏ. పి లో 500 మార్కులు వచ్చినా సీటు రాదన్నారు ఎందుకంటే తెలంగాణ లో కాలేజ్ లు ఎక్కువ ఉన్నాయి కాబట్టి సీటు రావడానికి చాన్స్ ఉందని అన్నారు.స్పోర్ట్స్ లో వాలీ బాల్,బ్యాడ్మింటన్ లో గెలుపొందిన స్టూడెంట్స్ కు బహుమతులు అందజేశారు.పాటలు,డ్యాన్స్ మంచి కల్చరల్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సుదీర్, సతీష్,మరియు టీచింగ్ స్టాఫ్ రాములు,రాజేశ్వర్ రెడ్డి, జనార్దన్ చారి, అకౌంటెంట్ శ్రీశైలం మరియు పేరెంట్స్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలి.

- వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు.
- పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి, మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు.
- మద్యం దుకాణాలు నిర్ణీత సమయంలో మూసేయాలి. మైనర్లకు మద్యం అమ్మకూడదు
- మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవద్దు

**మొయినాబాద్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

చేవెళ్ల నియోజకవర్గం .షాబాద్. మొయినాబాద్ .పోలీస్ బందోబస్త్ తో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు. నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలి, పోలీసు వారి సూచనలు పాటించాలని ఏసిపి కిషన్ ప్రజలకు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినది అని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యం గా పటిష్ఠమైన బందో బస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహిం చడం జరుగుతుంది. పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహి ంచబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అని ఎస్పి గారు హెచ్చరించారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసుసేవలు ఉపయోగించుకోవాలి అని చేవెళ్ల ఏసిపి కిషన్ కోరారు.



## పెండింగ్ గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే ప్రభుత్వం చెల్లించాలి!

**కల్హే ర్. డిసెంబర్ 30 ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మండల కేంద్రమైన కల్హేర్లో గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలని కల్హేర్ ఎంపీడీవో కార్యాలయం ముందు సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం ఎంపీడీవో రమేష్ బాబు కు వినతి పత్రం అందజేయడం జరిగింది. సి.ఐ.టి.యు. నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ కల్హేర్ మండల పరిధిలో ఉన్న గ్రామాలకు సంబంధించిన గ్రామపంచాయతీ కార్మికులకు రెండు నుండి ఆరు నెలల నుండి జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారు కొన్ని గ్రామపంచాయతీలో డబ్బులున్న నెలకు చెల్లించడం లేదని అన్నారు జీతాలు నెలకు ఇవ్వకపోగా కార్మికులు బయట అప్పు తెచ్చి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు చాలామంది గ్రామపంచాయతీ కార్మికులు నెల జీతం పై ఆధారపడిన కుటుంబాలను పోషించుకుంటున్న పరిస్థితులు జాలా ఉన్నాయని అన్నారు.ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పొట్ట కొట్టకుండా నెలనెలకు జీతాలు వచ్చే విధంగా చూడాలని అన్నారు గ్రామం లో ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా శుభ్రంగా ఉందంటే జిపి కార్మికుల కృషి అని అన్నారు ప్రభుత్వం ఇచ్చిన సర్వేలు ఇతర పనులు ప్రతి అధికారి జిపి కార్మికులకే అటాచ్మెంట్ చేసి పనులు చేపిస్తున్న పరిస్థితి ఉందన్నారు కుల గణన సర్వేలో టీచర్లు సర్వే చేయమని ప్రభుత్వం పదివేలు ట10000ఊ ఇస్తే గ్రామపంచాయతీ కార్మికులు తిరగాలని గ్రామపంచాయతీ కార్యదర్శి చెప్పడంతో అందులో భాగస్వాములయ్యారు మరి వారికి నయ పైసా కూడా ఇవ్వలేదని కష్టం ఒకరిది డబ్బులు మరొకరికి ఇలా అధికారులు దాపురించారని అన్నారు.




ప్రభుత్వ ఉద్యోగం ఉన్న అధికారులకు. ఒక్క నెల వారం రోజులు జీతాలు రాకపోతే ఈ.ఎం.ఐ.కట్టేది ఉంది కాబట్టి వాటికి ఫైన్ పడుతుంది ప్రభుత్వం సమయానికి ఇస్తలేదని ప్రభుత్వంపై అనేక పోరాటాలు ఆర్భాటాలు చేస్తారు.మరి ఇలాంటి చిన్న జీతం చేస్తున్న పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి ఎలా ఉంటుందనేది అధికారులు. ప్రభుత్వం తెలుసుకోవాలని. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం గ్రామ పంచాయితీ కార్మికులకు ప్రతి నెల జీతం పెండింగ్ లేకుండా ఇవ్వాలని అన్నారు వెంటనే పెండింగ్లో ఉన్న జీతాలు మరియు కాస్మోటిక్ సరుకులు వెంటనే ఇవ్వాలని పెరిగిన ధరలకు అనుకూలంగా పదనిమిది వేలు ట18000ఊ గా పెంచాలని ఈఎస్ఐ - పిఎఫ్ సౌకర్యం కల్పించాలని వారసత్వ ఉద్యోగం కొనసాగించాలని సిఐటియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు సాయిలు. మాసాన పల్లి ఎల్లయ్య .దశరథ్. సుధాకర్ అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి సిఎం కప్ క్రీడలకు ఎంపికైన విద్యార్థినిలు

- విద్యార్థినిలను అభినందించిన హెచ్ఎం, టీచర్లు
- హనుమకొండ, గచ్చిబౌలిలో రాష్ట్రస్థాయి పోటీలు
- క్రిషికకు గోల్డ్ మెడల్ అందజేసిన టిఓఏజి సెక్రటరీ మల్లారెడ్డి

**యాచారం, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

విద్యార్థినిలు తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. యాచారం జడ్పీ హైస్కూల్ కు చెందిన అక్షిత, క్రిషిక ఈ పోటీలకు ఎంపికైనట్లు మండల సీఎం కప్ ఇన్చార్జి పిడి మల్లేష్ సోమవారం పేర్కొన్నారు. ఈనెల 19న సరూర్నగర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడల్లో విజేతగా నిలిచిన క్రిషికకు రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి గోల్డ్ మెడల్ అందజేశారు. అథ్లెటిక్స్ అండర్ 14 విభాగంలో ఏడవ తరగతి చదువుతున్న కృషిక ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. పదవ తరగతి చదువుతున్న అక్షిత పారా అథ్లెటిక్ విభాగంలో లాంగ్ జంప్ షాట్ పూట్ లో రాష్ట్రస్థాయిలో ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈనెల 31,వచ్చే నెల 1, 2 హనుమకొండలో



నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీలో కృషిక, అవే తేదీల్లో గచ్చిబౌలిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి క్రీడల్లో అక్షిత పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఇరువురిని పాఠశాల హెచ్ఎం నరసింహ, ఇతర టీచర్లు అభినందించి రాష్ట్రస్థాయిలోనూ క్రీడా నైపుణ్యాలతో అత్యద్భుతంగా రాణించాలని ఆకాంక్షించారు.

# ప్రజా పాలనలో ప్రజలు లేరా ప్రజావాణిలో పబ్లిక్ నీల్

**- ఖాళీ కుర్చీలకు సమస్యలు చెప్పాల్సి వస్తున్నది**

**- కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి.**

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



ఎన్నో నెలలుగా డివిజన్లో ఉన్న సమస్యలను పరిష్కరిం చాలని, విస్తరిస్తున్న శివారు ప్రాంతాల మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేయాలని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మరియు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కలిసి హాజరైన ప్రజావాణి కార్యక్రమంలో హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య నిర్వహించిన కార్యక్రమంలో వారు లేని ఖాళీ కుర్చీకి సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో కొత్తగా నిర్మిస్తున్న ఇళ్లకు ఇంటి నెంబర్లను నెల, 15 రోజుల క్రితమే ఇచ్చి ఎన్నో సంవత్సరాల క్రితం ఇంటి నెంబర్ వచ్చినట్లు దొంగ పర్మిషన్లు సృష్టించి తప్పుడు పత్రాలను విడుదల చేస్తూ జిహెచ్ఎంసి నిబంధనలను అధికారులు ఉల్లంఘిస్తున్నారు, కావున వీటిపై వెంటనే ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ సంబంధిత అధికారి సెలవులలో లో ఉండడం వలన ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ గారికి బాధ్యతలు తాత్కాలికంగా ఇవ్వడంతో తాను కూడా అందుబాటులో లేకపోవడంతో జోనల్ కమిషనర్ గారికి సమస్యలు తెలియజేయడంతో అధికారుల మధ్య సంబంధం లేకపోవడం వలన డివిజన్లో ఉన్న ప్రధాన సమస్యలను ఎవరికి చెప్పలేని దీనమైన పరిస్థితిలో ఉన్నామని అన్నారు. ప్రజా పాలనలో చేస్తున్న ఇందిరమ్మ ఇల్లుల సర్వే కేవలం కాంగ్రెస్ నాయకులకే నా లేక రాష్ట్ర ప్రజలందరికా. ప్రజలందరికీ అయితే కనీసం స్థానిక కార్పొరేటర్లకు సమాచారం ఇవ్వకుండా సర్వే చేస్తున్న అధికారులు స్వయంగా జిహెచ్ఎంసి వారైనా లేక నకిలీ అధికారుల అనే తెలియని పరిస్థితిలో ప్రజలు ఆందోళన పడుతూ మమ్మల్ని సంప్రదిస్తున్నారని, అదేవిధంగా ఇంతకుముందున్న టీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు కేవలం వాళ్ళ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిలో వ్యవహరిస్తున్నారని ప్రజలు మాతో అంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి లైట్స్ విభాగం, అర్బన్ బయోడైవర్సిటీ, టౌన్ ప్లానింగ్ మరియు ఇతర సంబంధిత అధికారులు మరయు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుంటి సాకులతో కాలం వెల్లదీస్తున్న ఆర్టీసీ అధికారులు

**- బస్సులు పునః ప్రారంభించాలని ప్రజావాణిలో వినతి**

**- ఎమ్మెల్యే ఆదేశించినా తీరుమారని అధికారులు తీరు**

**- ఆదేశాలను పెడచెవిన పెడుతున్న ఆర్టీసీ అధికారులు**

**- వినతి అందజేసిన పిఆర్జే ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్**

**- ప్రజావాణిలో వినతి ఇచ్చిన తిరస్కరించేలా అధికారులు**

యాచారం, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):



సమస్యల కోసం వినతి అందజేస్తే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇవ్వాల్సిన అధికారులు ఇందుకు భిన్నంగా వ్యవహరించారు. కల్వకుర్తి డిపోనుంచి మేడిపల్లి మాల్, హైదరాబాద్ బస్సులను పున ప్రారంభించాలని ఇబ్రహీంపట్నంలో జరిగిన ప్రజావాణిలో ఆర్టీసీ అధికారులకు పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షులు పొద్దుటూరి రవీందర్ గుప్తా వినతి అందజేశారు. అనంతరం రవీందర్ మాట్లాడారు. బస్సుల విషయమై వినతి అందజేస్తే అధికారులు స్పందిస్తారని పైపెచ్చు అలా స్పందించకపోవడంతో వినతిని తిరస్కరించేలా అధికారులు మాట్లాడారని అన్నారు. కలెక్షన్ లేకపోవడంతో బస్సులు రావడంలేదని ప్రజలు వినతి అందజేస్తే బస్సులు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బస్సుల విషయమై నాలుగేళ్లుగా డిపో అధికారుల చుట్టూ తిరిగిన అధికారులు స్పందన కొరవడిందని బస్సులను ప్రారంభించాలని కోరితే కుంటి సాకులతో కాలయాపన చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారన్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, ఆర్టీసీ ఎండి సజ్జనార్ ప్రజల ప్రయాణ ఇబ్బందుల రీత్యా తగినన్ని బస్సులు నడపాలని ఆదేశించినా అధికారులు మాత్రం ఆదేశాలను పెడచెవిన పెడుతున్నారని అన్నారు. ప్రజావాణిలో వినతి ఇచ్చిన తిరస్కరించేలా అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. సమస్యల పరిష్కారమై ప్రజావాణిలో వినతులు అందజేసిన అక్కడ కూడా స్పందన కొరవడిందన్నారు. అధికారుల తీరు మారితే తప్ప గ్రామీణ ప్రజల ఇక్కట్లు తీరవని అన్నారు. కరోనా సమయంలో రద్దయిన అన్ని బస్సుల్ని పౌనో ప్రారంభించాలని కోరారు ఈ మేరకు సర్వే నిర్వహించి బస్సులు ఏర్పాటు చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

# విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందించడం కోసమే పద్య పఠన పోటీలు

**- శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి.**

**-మండల స్థాయిలో అన్ని పాఠశాలల్లో పద్య పఠనం ,**

కొల్చారం( ప్రజాజ్యోతి )



విద్యార్థుల్లో పఠనాసక్తి రోజురోజుకు తగ్గిపోతుంది అని రంగంపేట మదనానంద సరస్వతి ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. విద్యార్థులలో పఠనాసక్తి పెంపొందించడం కోసం మండల స్థాయిలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పద్య పఠనం భాగవత రామాయణ ఇతిహాసాల కు సంబంధించిన అంశాలపై పరీక్ష పోటీలు నిర్వహించినట్లు మాధవానంద స్వామి తెలిపారు ఇలాంటి పరీక్షల వల్ల విద్యార్థుల్లో పట్టణ శక్తి పెంపొందడంతోపాటు హిందూ సంస్కృతి సాంప్రదాయాలు పురాణ ఇతిహాసాలపై అవగాహన అవగాహన ఏర్పడుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ వల్ల భవిష్యత్తు తరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు చెప్పిన వారమవుతామన్నారు . అందుకోసమే మండల స్థాయిలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పద్య పఠనము రామాయణ భాగవత ఇతిహాసాలపై స్వల్ప రూప ప్రశ్నలతో పరీక్ష పోటీలు నిర్వహించినట్లు తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు ఇకముందు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పొందిన విజేతలకు పాఠశాల స్థాయిలో ప్రథమ దితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మాధవానంద స్వామి చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో, నాచారం పీఠాధిపతి మధుసూదనానంద సరస్వతి స్వామి, ప్రముఖ సంస్కృత పండితుడు దోర్బల ప్రభాకర్ శర్మ, కొల్చారం ఎంఈఓ సత్యనారాయణరావు, విశ్రాంత ఉపాధ్యాయులు ప్రభు లింగం తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

**- విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి**

**- వివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి**



చేవెళ్ల డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని వివేక నంద కళాశాల ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి అన్నారు. చేవెళ్లలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా వివేక నంద జూనియర్ కళాశాలలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 8 గ్రామాలకు చెందిన ఐదు జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చేవెళ్ల ఖండా కార్యకారిని బుర్ల కుమార్, ప్రవీణ్ కుమార్, రవికాంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... దేశంలో పురాతనమైన క్రీడా కబడ్డీ దేహదారిద్యంతో పాటు శరీరాన్ని మనసును చురుకుగా ఉంచుతుందన్నారు. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. వజ్ర సంకల్పం కలిగిన చైతన్యవంతులైన యువకుల అవసరం నేడు దేశానికి ఎంతో ఉందన్నారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యువకులకు స్వయం సేవకులకు ఐక్యతను దేశభక్తిని పెంపొందించే క్రీడలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి బహు మతులు అందజేశారు.

## సురంగల్ గ్రామంలో జెసిబి తో పిచ్చి చెట్లను మొక్కలను తొలగిస్తున్న యువకులు, గ్రామ పెద్దలు

మొయినాబాద్, డిసెంబర్ 30: (ప్రజా జ్యోతి)



కట్టమైసమ్మ కట్టకు ఇరువైపుల ఉన్న పిచ్చి చెట్లను, మొక్కలను తొలగి ంచడానికి గుమ్మల్ల సీతా రాంరెడ్డి, బొర్రా జగన్ ముందు కొచ్చి చేయి ంచారు. యువకులు నడం బిగించారు. మండల పరిధి లోని సురంగల్ గ్రామంలో గల పెద్ద చెరువు మీద ఉన్న కట్టమైసమ్మ ఆలయం సమీసంలో చెరువు కట్ట మీద ఇరువైపుల ఉన్న పిచ్చి చెట్లను, పిచ్చి మొక్కలను జేసీబీ సహాయంతో తొలగించారు. కట్ట మీద ఉన్న గడ్డిని డోజర్ సహాయంతో తొలగించారు. " చెరువు కట్టకు మొరం పోసి వెడల్పు చేయడానికి గ్రామ యువకులు నడుం బిగించారు. కట్ట మీద ఉన్న మైసమ్మ ఆలయంను మరింత అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇప్పటికే గత ఏడాది నుంచి ప్రతి అమవాస్యకు అన్నప్రసాద కార్యక్రమంను కొన సాగిస్తున్నారు. అన్నప్రసాదం ఏర్పాటు చేయడానికి ప్రతి అమవాస్యకు దాతలు కొందరు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు. అన్నప్రసాద కార్యక్రమం విజయ వంతంగా కొనసాగుతుందని యువకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అమ్మవారి దేవాలయం అభివద్ధిలో అందరు భాగస్వాములు కావాలని గ్రామ యువకులు కోరుతున్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని యువకులు, గ్రామ పెద్దలు కోరుతున్నారు. కార్యక్రమంలో గ్రామ యువకులు గుమ్మళ్ల సీతారాంరెడ్డి, బొర్ర జగన్, యాలాల గౌతంరెడ్డి, పోతుల ప్రభుయాదవ్, కొంగరి నారాయణరెడ్డి, ఈగ మహేష్ రెడ్డి, ఈగ వెంకట్ రెడ్డి. యాలాల బల్వంత్ రెడ్డి, మేకల మైసయ్య, పాషం బాల్ రాజు. దుర్గం శంభుయాదవ్,దుర్గం సాయియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## కూలి కోసం వెళ్లిన మహిళ అదృశ్యం



కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 30

కూలి పనికి వెళ్లి మహిళా అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని శేరితాండ గ్రామ పంచాయ తీలో సోమవారం రోజున చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శేరితండ గ్రామ పంచాయ తీకి చెందిన కేతావత్ మనీ 36 సం, శనివారం రోజున కూలి పని కోసం గుమ్మడిదల వెళ్తానని భర్త రాజుతో చెప్పగా శేరి తండా నుండి రాజు మనీని కౌడిపల్లి బస్టాండు లో వదిలిపెట్టి వెళ్ళాడు శనివారం సాయంత్రం 6 గంటలకు కౌడిపల్లి బస్టాండుకు మని ని తీసుకుపోవడానికి రాగా రాత్రి 11 గంటల వరకు కూలికి వెళ్లిన మనీ రాలేదు రాజు రాత్రి ఇంటికి వెళ్లి ఆదివారం ఉదయం 9 గంటలకు గుమ్మడిద ల వెళ్లి అక్కడ పనికి వెళ్లిన కూలీలను విచారించగా మనీ ఉదయం 9 గంటలకు కనిపించిందని తరువాత మధ్యాహ్నం మూడు గంటలకు కళ్ళు దుకాణంలో కనిపించిందని కూలీలు తెలిపారు రాజు గుమ్మడిదల పోలీస్ స్టేషన్లో సిసి కెమెరాలో చూడగా మనీ ఆచూకీ తెలియలేదు బంధువులకు సమాచారం ఇచ్చినప్పటికీ మనీ ఆచూకీ తెలియలేదు సోమవారం రోజున మనీ భర్త కేతావత్ రాజు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**– అదనపు కలెక్టర్ నగేష్**



మెదక్ (ప్రజాజ్యోతి )

ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా లోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో సంబంధిత అధికారుల తో కలిసి అదనపు కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా (72) ఆర్జీలను అదనపు కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ధరణి -18, పింఛన్లు-04, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు-18, రుణమాఫీ 07- ఇతర సమస్యలు 25 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్ఓ భుజంగరావు జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య కార్యకర్తలు నాయకులుగా ఎదిగెందుకు చక్కని వేదిక భారతీయ జనతా పార్టీ

**-సంస్థాగత ఎన్నికల సమాయత్త సమావేశంలో రాష్ట్ర బిజెపి నాయకులు నాదెండ్ల రవీందర్**

అందోలు, డిసెంబర్30 (ప్రజాజ్యోతి):

రాజకీయంగా ఎదగడానికి ధనబలం కాపీరైట్ కాదని సేవాగుణం, నాయకత్వ లక్షణాల కలబోత కలిగిన సామాన్య కార్యకర్తలు నాయకులుగా ఎదిగెందుకు చక్కని వేదిక భారతీయ జనతా పార్టీ అని, సంస్థాగత ఎన్నికల సమాయత్త సమావేశంలో రాష్ట్ర బిజెపి నాయకులు నాదెండ్ల రవీందర్ అన్నారు. అందోలు మండలం రాంసాన్ పల్లిలో పార్టీ మండల అధ్యక్షులు శివచందర్ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అథితిగా హాజరై రాష్ట్ర బిజెపి నాయకులు నాదెండ్ల రవీందర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల గురించి, పార్టీలో అంతర్గతంగా జరిగే సంస్థాగత ఎన్నికల గురించి కార్యకర్తలతో చర్చించి, పలు సూచనలు చేసారు. అనంతరం వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాలకు, బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పించేది కేవలం భారతీయ జనతా పార్టీ మాత్రమే అని అన్నారు. ఒక ముస్లిం మైనారిటీకి చెందిన అబ్దుల్ కలాం ను రాష్ట్రపతిగా చేసిన ఘనత, ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిగా, చేసిన ఘనత భారతీయ జనతా పార్టీదని గుర్తుచేసారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అతని ఆశయాలే శాసనంగా భావించే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. భారతీయ జనతా పార్టీ కుటుంబ రాజకీయాలను ప్రోత్సహించదని, కష్టపడిపనిచేసే ప్రతీ కార్యకర్త ను పార్టీ గుర్తిస్తుందని, పార్టీ సూచనల మేరకు పనిచేసుకుంటూ పోతే మంచి నాయకులుగా ఎదిగేందుకు పార్టీ చక్కటి వేదిక అవుతుందని అన్నారు. పార్టీ



ఎదుగుదలకు సైనికుడిలా పని చేస్తా

**-పార్టీ మండల అధ్యక్షులు శివచందర్**

గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ బూతుల్లో అధిక్యం సాధించాం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలకు గెలుచుకోవడం కోసం కృషి చేస్తాం. పార్టీలో జరుగుతున్న సంస్థాగత ఎన్నికల సందర్భంగా పార్టీ మరో అవకాశం ఇస్తే పార్లమెంటు ఎన్నికల పెరిగిన ఓటు శాతాన్ని మరింత పెంచి స్తానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్తానాలు గెలపుదిశగా కృషి చేస్తామని అన్నారు. పార్టీ మండల అధ్యక్షులుగా ఇతరులకు అవకాశం ఇచ్చినా వారికి నా వంతు పూర్తి సహకారాలు పార్టీ ఎదుగుదలకు అందజేస్తానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ చంద్రశేఖర్, మాజీ జెడ్పిటిసి భూమయ్య, నర్సింలు, నర్సింహారెడ్డి, మహేందర్, నాగభూషణం, ఎన్.దత్తు, ఖలీల్, సంగమేశ్వర్, అశోక్, శంకర్, ప్రభాకర్, సత్యానారాయణ, రమేశ్, రాకేష్ గౌడ్, మహేష్, హనుమాన్ దాస్, అభినయ్ తధితరులు పాల్గొన్నారు.

## సాంఘిక శాస్త్రం అంశంపై విద్యార్థులకు పోటీ పరీక్ష

**-ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన**

**-మండల విద్యాధికారి నర్సింగ్ రావు.**

పెద్దేముల్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి :

వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సాంఘిక శాస్త్రంతో ఉపయోగం అనే అంశం పై అవగాహన కల్పించడం కోసం పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ఆధ్వర్యంలో టాలెంట్ పరీక్ష నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మండల విద్యాధికారి నర్సింగ్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సోషల్ టాలెంట్ పరీక్ష భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. భవిష్యత్తులో సివిల్స్ గ్రూప్ వంటి పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలంటే విద్యార్థులకు సాంఘిక శాస్త్రంపై మంచి పట్టు సాధించాలన్నారు. సోషల్ టాలెంట్ టెస్ట్ లో తెలుగు మీడియం విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించగా తట్టేపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి రాధిక అనే బాలిక ద్వితీయ బహుమతి సాధించగా అదే పాఠశాలకు చెందిన మరో విద్యార్థి ఐశ్వర్య,, తృతీయ



బహుమతిని సాధించిందని పేర్కొన్నారు. కందనెల్లి పాఠశాల విద్యార్థి రాజేష్, ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల్లో ప్రథమ బహుమతి సాధించాగా ఇందూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మాధవి, ద్వితీయ బహుమతి సొంతం చేసుకుంది. కందనెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి స్వరూప, రేవతి సోషల్ టాలెంట్ టెస్ట్ లో విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు ద్యావరి నరేందర్ రెడ్డి, అంజయ్య, సంధ్యారాణి, అనురాధ, విజయ్ కుమార్, అశోక్, మురళి, బుజ్జమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల మాల సంఘ జేఏసీ అధ్యక్షులుగా నరేష్

యాలాల్ డిసెంబర్ 30 ప్రజాజ్యోతి

యాలాల మండల మాల సంఘ జేఏసీ అధ్యక్షులుగా నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం తాండూరు పట్టణ కేంద్రంలో మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ..... మాల సంఘ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానన్నారు. అన్ని రంగాల్లో మాలలకు సమున్నత స్థానం లభించే వరకు తాను ముందుండి పోరాడుతానన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలను త్వరలో వేయనున్నామన్నారు. మాలలను ఒకే తాటిపై తీసుకువచ్చి వారి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు తీసుకువెళ్లడంలో తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని అందించిన రాష్ట్ర




సభ్యులకు, జిల్లా సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలుపుతున్నానన్నారు. ఉపాధ్యక్షులు శ్రీనివాస్ కే నర్సింలు సాయిలు ప్రధాన కార్యదర్శిగా ఎం నర్సింలు ఎం అశోక్ కార్యదర్శిగా ఎం కృష్ణ వెంకటయ్య అమూర్తప్ప తిమ్మప్ప బలరాం మాల మహానాడు నూతన కమిటీగా ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# చీర కొంగుకు కట్టేసుకున్న పసి బాలుడు మాయం!

**-గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారంటూ పోలీసులకు ఫిర్యాదు**

**-ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై విఠల్ రెడ్డి**

**తాండూర్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి :**

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గౌతాపూర్ గ్రామంలోని మల్లికార్జున దేవాలయం వద్ద బతుకు తెరువు కోసం వచ్చిన ఆ కుటుంబంలో ఓ పసి బాలుడు మిస్ అయిన ఘటన చోటు చేసుకుంది. రాత్రి నిద్రించే సమయంలో పసిపాలుడు బయటికి వెళతాడనే భయంతో బాలుడి తల్లి తన చీర కొంగుకు కట్టుకుని నిదిరించిందని చెప్పారు. పక్కలో ఉన్న ఏడాది బాలున్ని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకు పోయారంటూ సోమవారం రోజు కరన్ కోట్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని పసి బాలుడు మిస్సయిన ఘటనపై అక్కడి స్థానికుల తో పాటు బతుకుదెరువు కోసం వచ్చిన ఆ కుటుంబ సభ్యుల అను ఆరా తీశారు. కర్ణాటక రాష్ట్రం చిత్తాపూర్ ప్రాంతానికి చెందిన భాష అనే వ్యక్తి భార్య గోరేబీ,తన ముగ్గురు పిల్లలతో కలిసి గౌతాపూర్ గ్రామానికి బతుకు తెరువు కోసం వచ్చారని గత కొన్ని రోజులుగా గ్రామంలో గ్యాస్ స్టవ్ రిపేర్లు, చిన్న చిన్న మరమ్మత్తుల పనులు చేసుకుని జీవనోపాధి పొందుతున్నారని చెప్పారు.



ఆదివారం రాత్రి గ్రామంలోని మల్లిఖార్జున స్వామి ఆలయ ప్రాంగణం వద్ద కుటుంబంతో కలిసి నిద్రించిన్నట్లు గుర్తించమన్నారు. తన కుమారుడిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకో పోయారంటూ పోలీసుల ముందు మొరపెట్టుకున్నారు. ఇట్టి విషయాన్ని సీరియస్గా తీసుకున్న ఎస్ఐ మిస్సింగ్ అయిన బాలుడి ఆచూకీ కోసం అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ఓ నెగెటివ్ రక్తం కోసం గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యుల ఆరాటం

**-స్పందించిన యువశక్తి ఫౌండేషన్**

**-రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న యువకుడు సందీప్ గౌడ్**

**తాండూర్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి :**

తాండూరు పట్టణానికి చెందిన ఓ మహిళ నిండు గర్భిణీ స్త్రీ కానుపు కోసం ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లింది. కాన్పు చేయడంతో పాటు ఆపరేషన్ చేయాల్సి ఉందని ఆ మహిళకు అత్యవసరంగా ఓ నెగెటివ్ రక్తం అవసరమని అక్కడి ఆసుపత్రి డాక్టర్లు చెప్పారు. దీంతో దిక్కుతోచని స్థితిలో ఆ మహిళ కుటుంబ సభ్యులు ఓ నెగెటివ్ రక్తం కోసం తీవ్రంగా ప్రయత్నించే తరుణంలో విషయం తెలుసుకున్న యువ శక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు కాగితాల మధు ఫౌండేషన్ సభ్యుడైన సందీప్ గౌడును మాట్లాడి గర్భిణీ స్త్రీ కి కావలసిన ఓర్ నెగెటివ్ రక్తం దానం చేసేందుకు ముందుకు తీసుకువచ్చేటవనంతో ఆ మహిళా కుటుంబ సభ్యులు ఆనందంలో మునిగిపోయారని యువశక్తి ఫౌండేషన్ నిర్వాహకులు చెప్పారు.మా కుటుంబంలోని ఓ గర్భిణీ స్త్రీ కి ప్రాణం పోయడంతో పాటు జీవితంలో మరిచిపోలేని విధంగా సహాయం చేశారని యువశక్తి ఫౌండేషన్ సభ్యులకు గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణానికి చెందిన అరుణ అనే మహిళా నిండు గర్భిణీ స్త్రీ డెలివరీ కోసం పాలమూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఆమెకు రక్తహీనత కారణంగా ఓ నెగెటివ్ రక్తం ఉంటేనే ఆపరేషన్ చేయడం సాధ్యమవుతుందని అక్కడి



ఆసుపత్రి డాక్టర్లు సలహా ఇచ్చారని చెప్పారు. కావలసిన రక్త నమూనా సేకరించకపోతే హైదరాబాద్ గాంధీ హాస్పటల్ కి పంపిస్తామని చెప్పడంతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో బ్లడ్ దొరకక కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధుకు చెప్పడంతో వెంటనే స్పందించి ఫౌండేషన్ సభ్యుడు సందీప్ గౌడ్ తో రక్తదానం చేయించామని యువశక్తి ఫౌండేషన్ నిర్వాహకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధు, సందీప్, ఆంజనేయులు పాల్గొన్నారు

# కోటిపల్లి మండలానికి వచ్చిన ఎస్ఐ గఫర్ ను మర్యాదపూర్వకంగా కలిసినా బిఆర్ఎస్ నాయకులు

**కోట్ పల్లి మోమిన్ పెట్ డిసెంబర్30**



ప్రజాశక్తి సాధారణ బదిలీలో భాగంగా నూతనంగా కోట్ పల్లిమండలానికి వచ్చిన ఎస్సై గఫర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సన్మానించిన కోట్ పల్లి మండల బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో కోటిపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సుందరి అనిల్ గారు. మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్ తాజా మాజీ సర్పంచ్లు గొద్దలి మల్లయ్య రామ్ చందర్ కృష్ణ వెంకటయ్య. పెంటా రెడ్డి .ఏఎంసీ మాజీ చైర్మన్ మహేందర్ మండల పార్టీ జనరల్ సెక్రెటరీ నర్సింలు మండల పార్టీ ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి. మండల పార్టీ యూత్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి మండల పార్టీ మైనార్టీ నాయకుల. మహబూబ్ హుస్సేన్ హాశం.. ఫైజొద్దీన్ మైనుదిన్. మైబు పటేల్ అబుసిద్ధిక్. కరీం రషీద్. గ్రామ కమిటీ అధ్యక్షులు సాధాత్. మాణిక్యం. పెంటయ్య పటేల్. టిఆర్ఎస్ నాయకులు. వెంకటేశం ఏసు.రవి. కుమార్. యూ యేసు.స్వామి దాస్.కే ఎల్లయ్య. పెంటయ్య. మరియు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## కోనాయిపల్లి ( పి టి ) గ్రామంలో విషాదం...

**- పృథ్వీ రాజును హత్య చేశారా లేదా యాక్సిడెంట్**

**- పృథ్వీ రాజు మరణం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి**

**మనోహరాబాద్, డిసెంబర్ 30 ( ప్రజా జ్యోతి )**



మనోహరాబాద్ మండలంలోని కోనేపల్లి పిటి గ్రామంలో విషాదం అలుముకుంది. యువకుడు పృథ్వి చని పోవడంతో గ్రామం కన్నీరు మున్నిరయింది 23 వయసు గల యువకుడు చని పోవడంతో కోనాయి పల్లి పిటి గ్రామం ప్రజలు తీవ్ర విషాద ఛాయల్ అమ్ము కున్నాయి. ఆదివారం, తన గ్రామం నుంచి సిద్దిపేట్ జిల్లా ములుగు మండల్ కొత్తూరు గ్రామం నుంచి తిరుగు ప్రయాణమైన పృద్వి రాత్రి 10:00 50 నిమిషాలకు హత్యకు గురయ్యాడా లేదా యాక్సిడెంట్ జరిగిందని కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తన సోదరుడు 10 గంటలకు ఫోన్ చేయగా పదినిమిషాల్లో వస్తున్నా అన్న పృద్వి తిరిగి ఇంటికి రాకపోవడంతో మళ్లీ ఫోన్ చేయడంతో ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చి వెతకటం మొదలుపెట్టారు. తెల్లారి చూసేసరికి బండ తిమ్మాపూర్ గ్రామ శివారులో పృద్విని గుర్తించి తన కుటుంబీకులు కన్నీరు ఉన్నాయిరా దీంతో తన సోదరుడు ములుగు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు హత్య లేదా యాక్సిడెంట్ అనే దర్యాప్తు చేపడుతున్నట్లు ములుగు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

**- ఎంపీడీవో విజయలక్ష్మి**



**మోమిన్ పెట్ డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి )**

తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఎంపీడీవో విజయలక్ష్మి సూచించారు సోమవారం మోమిన్ పెట్ మండల పరిధిలోని చీమల దరి , అగ్రమాధి ఖుర్దు, మేక వనంపల్లి, బూరుగుపల్లి గ్రామాలలో ఎంపీడీవో విజయలక్ష్మి వెరిఫికేషన్ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో వచ్చే విధంగా చూస్తామని ఆమె అన్నారు అధికారులు సర్వేలో అడిగిన సరిగా ఇచ్చి మీ ఇండ్లు వచ్చే విధంగా చూసుకోవాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీసెక్రటరీలు భరత్ టి సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**బొంరాస్ పేట్ డిసెంబర్ 30 ప్రజాజ్యోతి:**



బొంరాస్ పేట్ మరియు దుద్యాల్ మండల కేంద్రంలోని కార్యాలయంలో సోమవారం రోజు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి, కాడ ఆఫీసర్ వెంకటరెడ్డి,జిల్లా గ్రంథాల చైర్మన్ రాజేష్ రెడ్డి, పిఎస్సిఎస్ చైర్మన్ జయకృష్ణ ,నర్సింలు గౌడ్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం బాయ్స్ హై స్కూల్ లో సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్




కుల్కచర్ల డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి)

కుల్కచర్ల మండల కేంద్రంలో బాయ్స్ హై స్కూల్లో సాంఘిక శాస్త్రంపరీక్షను నిర్వహించడం జరిగిందని మండల సోషల్ ఫోరమ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వెంకటేష్,అజ్మత్ లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి MEO హబీబ్ అహ్మద్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ పరీక్షలో తెలుగు మీడియం విభాగంలో సాల్వీడ్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని. అశ్విని ప్రథమ బహుమతి పొందగా,అదే పాఠశాలకు చెందిన ప్రవీణ్, అంబిక ద్వితీయ బహుమతులు పొందారు.కాగా బండవెల్కిచర్ల ఉన్నత పాఠశాల విద్యార్థి. శివ తృతీయ బహుమతి సాధించాడు. ఇంగ్లీష్ మీడియం విభాగంలో ముజాహిద్ పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.కార్తీక్ యాదవ్, .ఓంకార్, ప్రకాష్ లు ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందగా, అదే పాఠశాల విద్యార్థి. మహేష్ మరియు పుట్టపహాడ్ ఉన్నత పాఠశాల విద్యార్థి దీపిక లు తృతీయ బహుమతులు పొందడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యా యులు మోహన్, భాస్కర్, వెంకటయ్య, అనిల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠినమైన చర్యలు ఉంటాయి

### – డీజే లు పెట్టరాదు ఎస్ఐ పి శంకర్




బషీరాబాద్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి

డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తే కఠినమైన చర్యలు ఉంటాయని, డీజేలు పెట్టరాదని ఎస్ఐపి శంకర్ అన్నారు బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నందు సోమవారం రోజు ఎస్ఐ పి శంకర్ ఓ ప్రకటనలో మాట్లాడుతూ డిసెంబర్ 31 యువత మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు ఉంటాయని తెలిపారు. డీజే లకు పర్మిషన్ లేదు ,రేస్ డ్రైవింగ్ మరియు స్పీడ్ డ్రైవింగ్ చేయరాదు, వేగం కన్నా ప్రాణం మిన్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మమరం చేయబడును పట్టుబడితే జైలుకు కూడా పంపబడునని, దయచేసి ఇది అందరు గమనించ గలరు పరిమితికి లోబడి సంబరాలు చేసుకోవాలని మితిమీరి చేసుకోకూడదని పేర్కొన్నారు తోటి వారికి ఇబ్బంది కలిగించవద్దని, 12 గంటలు దాటిన డీజిల్ పెట్టి డ్యాన్సులు చేస్తే, మద్యం సేవించి రోడ్లపై ఉంటే చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. బషీరాబాద్ మండల ప్రజలకు అడ్వాన్సుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు అని ఎస్ఐ పి శంకర్ అన్నారు.

# విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ ఎఫ్ ఐ

చేర్యాల ప్రజాజ్యోతి :

ఎస్ఎఫ్ఐ 55 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా (ఎస్ఎఫ్ఐ) సోమవారం రోజున ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా అనంతరం ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు దర్శనం రమేష్ బోయిని మల్లేశం వారు మాట్లాడుతూ 1970లో డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో ఏర్పడిందన్నారు విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘం గా అవతరించిందన్నారు నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు వెళుతుందన్నారు దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ




రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య సమస్యలను బాగుచేయలన్నారు లేదంటే దేశంలో ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ను రానున్న ఎన్నికలలో విద్యార్థులే గద్దె దింపుతారు అన్నారు ఈ కార్యక్రమంలో దాసరి ప్రశాంత్,చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ డివిజన్ నాయకులు నాయకులు తాడూరి విక్రం గొర్రె మధు మహేష్ అనిల్ ప్రశాంత్ రవీందర్ అఖిల్ సంజు తదితరులు పాల్గొన్నారు.

## రామకోటి సంస్థ ఆధ్వర్యంలో త్రికుటేశ్వర దేవాలయంలో రామ, శివ లిఖిత యజ్ఞం

సిద్దిపేట ప్రజాజ్యోతి :

జిల్లాలోని పుల్లూరు బండ లోని త్రికుటేశ్వర దేవాలయంలో సోమవారం రామ, శివ లిఖిత మహాయజ్ఞం నిర్వహించారు.శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఆధ్వర్యంలో దాదాపు 100కు పైగా భక్తులు పాల్గొని రామ, శివ నామాలను లిఖించి, అక్కడే రామకోటి రామరాజు కి అందజేశారు.ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదన్నారు. శృంగేరి పీఠం వారు ఈ మహాయజ్ఞం చేపట్టగా రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగిస్తున్నట్లు తెలిపారు. భక్తులు, దేవాలయం వారు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాకులు కర్ణాల బాలకృష్ణ, రామగళ్ళ ప్రసాద్, గౌడుగు స్వప్న, బాలమణి, బుధవ్వ, సీతారామ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



## మృతిని కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్

నంగునూరు ప్రజాజ్యోతి :

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన నాగిల్ల రాజయ్య ఆదివారం రోజున మరణించడం జరిగింది విషయాన్ని తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్ కు తెలియజేయడంతో మృతుని కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నంగునూరు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివప్రసాద్ గౌడ్ కుల పెద్ద మనుషులు యాదగిరి, రామచంద్రం, హరిబాబు, నరేష్, ఐలయ్య, ప్రశాంత్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు సాయి శ్యామ్ , రాకేష్, చందు, శివ , అఖిల్ పాల్గొన్నారు



## వ్యవసాయ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి

ప్రజా జ్యోతి,దుబ్బాక

రామక్కపేట గ్రామానికి చెందిన అనుముల లింగం వయసు 48 సంవత్సరాలు అనే వ్యక్తి తన వ్యవసాయ పొలం వద్ద వ్యవసాయ పనులు చేస్తుండగా ప్రక్కనే ఉన్న బావిలో ప్రమాదవశాత్తు కాలుజారి పడగా నీట మునిగి మృతి చెందినట్లు తెలిపారు , అట్టి విషయంపై మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు



# లడ్డూ ప్రసాదంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**-దేవాదాయ శాఖ డివిజనల్ ఇన్ స్పెక్టర్ విజయలక్ష్మి**

**జగదేవపూర్ 30 డిసెంబర్(ప్రజాజ్యోతి)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద వేలం పాటలో దక్కించుకున్న టెండర్ దారులు లడ్డు, పులిహోరలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని దేవాదాయ శాఖ డివిజనల్ ఇన్ స్పెక్టర్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం జగదేవపూర్ మండలం లోని కొండపోచమ్మ ఆలయం వద్ద దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాటను నిర్వహించారు. గత పది రోజుల క్రితం అధికారులు కొబ్బరికాయలు, ఒడిబియ్యం, దుకాణ సముదాయంలకు, కొబ్బరి ముక్కలు, పూజా సామాగ్రిలకు బహిరంగ వేలం నిర్వహించారు. కాగా లడ్డు, పులిహోర, రెండు షాపులకు టెండర్లు, దేవాలయం ముందు పూల దండలు, ఆలయానికి రంగులు, విద్యుత్ దీపాల అలంకరణ, కిరాణం సప్లైకి గత పది రోజుల క్రితం టెండర్లు నిర్వహించినప్పటికి ఎవరు ముందుకు రాకపోవడంతో సోమవారం అధికారులు వాయిదా పద్దా టెండర్లను పిలిచారు. ఈ వేలంలో లడ్డు, పులిహోర ను తిగుల్ నర్సాపూర్కి చెందిన ప్రశాంత్ రూ.26.30 లక్షలకు, దేవాలయం ముందు పూల దండలు అమ్మకానికి అశోక్ రూ.16వేలు, షాపు నెంబర్3ను సత్యనారాయణ రూ.16వేలు, షాపు నెంబర్ 4 ను పోచయ్య 72వేలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ డివిజనల్ ఇన్ స్పెక్టర్ విజయ లక్ష్మి మాట్లాడు



తూ...ఆలయం వద్ద లడ్డు, పులిహోర ను దక్కించుకున్న టెండర్ దారులు నాణ్యత గా తయారు చేసి విక్రయించాలని సూచించారు. లడ్డు పులిహోర లో నాణ్యత పాటించకుంటే డిపాజిట్ రద్దు చేస్తామని తెలిపారు. టెండర్ ద్వారా అమ్మవారికి రూ.27.80లక్షల ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. జనవరి 13నుండి అమ్మవారి జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయాన్ని రంగులతో అందంగా అలంకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవికుమార్, సినియర్ అసిస్టెంట్ మహేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ రజిత రమేష్, సిబ్బంది కనకయ్య, హరి బాబు, మాజీ చైర్మన్ లక్ష్మి నరసింహ రెడ్డి, డైరెక్టర్ లు చెక్కల నరేశ్, లింగాల వజ్రమ్మ రఘుపతి తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమ పాలనలో కాంగ్రెస్ పార్టీ విఫలం నందన్ గౌడ్

**గజ్వేల్ డిసెంబర్ 30(ప్రజాజ్యోతి )**

ప్రజా సంక్షేమ పాలనలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బిజెపి రాష్ట్ర నాయకుడు నందన్ గౌడ్ అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో నందన్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ సర్కార్ 6 గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, రైతులను మోసం చేశారని, మహిళలకు నెల నెలా 2500 ఇస్తా అని, ఆడపిల్లల పెళ్లికి తులం బంగారం, కౌలు రైతులకు భరోసా ఇలాంటి ఎన్నో పథకాలను ఎన్నికల సమయంలో 420 హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ ప్రజలను మోసపుచ్చుతూ ప్రశ్నించే వారిపై కేసులు పెడుతూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ సంవత్సర పరిపాలన లో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు, ఇకనైనా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పాలన కొనసాగించాలని అన్నారు



# మహిళల నైతిక అభివృద్ధి దేశాభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జెర్ర ప్రతాప్

**- ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి**

**రాయపోల్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి**

మహిళల నైతిక అభివృద్ధి దేశ అభివృద్ధని,బాలికల చదువుతోనే సమాజ మార్పుకు నాంది, బాలికలు సామాజిక రుక్మాత్తులపై అవగాహన కలిగి ఉండాలని క్రై స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జెర్ర ప్రతాప్, రాయపోల్ మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిన నర్సింలు, బాలల పరిరక్షణ అధికారి బూరుగుపల్లి రాజు అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రం కేజీబీవీ పాఠశాలలో బాలల పరిరక్షణ, హక్కులు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలన వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో బాలలు మహిళ పై అనేక అరాచకాలు అత్యాచారాలు జరుగుతున్నాయని వాటి నివారణ కోసం ప్రజలందరూ చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస అవుతూ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. అలాగే విద్యార్థులు, పిల్లలు మొబైల్ ఫోన్ చూడడం సర్వసాధారణమైందని వారు మొబైల్ ఫోన్ లో ఏలాంటి యాప్ లు ఓపెన్ చేస్తున్నారు మొబైల్ దేనికోసం ఉపయోగిస్తున్నారు మొబైల్ వలన అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. బాలలకు రాజ్యాంగం ప్రకారం వారికి హక్కులు చట్టాలు కల్పించబడ్డవి వాటిని పొందే అధికారం బాలలకు ఉన్నాయన్నారు. వారి హక్కులకు భంగం కలిగించకుండా బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. రాజ్యాంగం వారికి ముఖ్యంగా కొన్ని హక్కులను కనిపించింది. బాలలకు జీవించే హక్కు రక్షణ పొందే హక్కు అభివృద్ధి చెందే



హక్కు ,భాగస్వామ్యపు హక్కు వీటితోపాటు బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం, చట్ట వ్యతిరేకంగా పిల్లల అమ్మకం కొనడం ,బాల్యవివాహాల నిరోధక చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, జీవినియల్ జస్టిస్ యాక్ట్, పిల్లల రక్షణ కోసం వారి సమస్యలపై ఫిర్యాదు చేయడానికి చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. విద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని ఎంచుకొని అది సాధించే వరకు కష్టపడి చదవాలన్నారు.బాల కార్మికుల నిర్మూలన, బాల్యవివాహాలు జరిగితే కలిగే పరిణామాలపై బాలికలకు అవగాహన కల్పించడం జరిగిందని, మహిళల నైతిక అభివృద్ధే దేశాభివృద్ధి అని బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించారు. దేశంలో మొదటి మహిళా టీచర్ సావిత్రిబాయి పూలే, అబ్దుల్ కలాం లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని పురుషులతో పాటు సమానంగా మహిళలు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఇన్చార్జి ఎస్ఓ శ్రీలత, రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్టులు కనక స్వామి, కొంగరిశ్రీనివాస్, కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పౌరులు తమ హక్కులను పొందాలి

**- ఎస్ఐ పి శంకర్**



**బషీరాబాద్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం క్యాద్గిర గ్రామంలో సోమవారం రోజు పౌర హక్కుల దినోత్సవం( సివిల్స్ రైట్స్ డే) హెచ్ డబ్ల్యు ఓ హాస్టల్ వెల్ఫేర్ అధికారి రాధిక ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బషీరాబాద్ ఎస్ఐ పి శంకర్, పాల్గొన్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ సమాజంలో పౌరులందరూ తమ హక్కులను పొందాలని అన్నారు. పౌరుడు తమ హక్కులను వినియోగించడంతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రతి నెల ఆఖరిలో గ్రామాలలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు గ్రామ సెక్రెటరీ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చీటింగ్ కేసులో ఇద్దరు వ్యక్తులకు ఏడాది జైలు శిక్ష

**పరిగి, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):**

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం చేన్గోముల్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను చీటింగ్ కేసులో దోషులుగా నిర్ధారించిన పరిగి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఏడాది జైలు శిక్ష విధించింది. చెన్గోముల పోలీసు స్టేషన్ చెందిన క్రైమ్ నెంబర్. 74/2012 యు/ఎస్ 420, 467 ఐపిసి కేసు (చీటింగ్ కేసు)లో ఇద్దరు నేరస్తులు అయిన చేన్గోముల్ గ్రామం, పూడూరు మండలానికి చెందిన ఏ1 యం. రాంచంద్రా రెడ్డి, ఏ2 సత్తార్ ఖాన్ లకు సోమవారం పరిగి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ నాగుల స్వప్న ఒక సంవత్సరం జైలు శిక్ష తో పాటు రూ. 6000/- జురుమానా విధించారు. ఈ కేసును అప్పటి ఎస్ఐ యండి మక్సూద్ అలి కేసు నమోదు చేసి ఛార్జ్ షీట్ వేయడం జరిగింది. వికారాబాద్ డిస్ట్రిక్ట్ ఎస్పీ కే. నారాయణ రెడ్డి పర్యవేక్షణ లో పరిగి డీఎస్పీ శ్రీనివాస్ తో పాటు పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చెన్గోముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, కోర్టు ఇన్చార్జి ఆఫీసర్ వీరన్న, ఎస్ఐ అలాగే చెన్గోముల్ కోర్టు కానిస్టేబుల్ శివ కుమార్ సాక్షులకు బ్రీఫ్ చేసి కోర్టు లో హాజరు పరిచారు. పరిగి కోర్టులో కేసును ఎపిపి యాదయ్య వాదించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి అందరికీ అభినందనలు తెలిపారు.

## టీజీటీ బయోసైన్స్ పోస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానం

**యాచారం, డిసెంబర్ 30 (ప్రజాజ్యోతి):**



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/కళాశాల (డేవిడ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ) యాచారం నందు ఖాళీగా ఉన్న టీజీటీ బయో సైన్స్ పోస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ నరేందర్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. టీజీటీ బయో సైన్స్ కోసం కనీస విద్యార్హత బిఎస్సి బీఈడీ కలిగి ఉండి దరఖాస్తు చేసుకోవాలని నెలకు వేతనం రూ. 18,200లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు పార్ట్ టైం ప్రాతిపదికన దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ పోస్ట్ కోసం పార్ట్ టైం పద్ధతిలో నియామకం జరగనున్నట్లు పేర్కొన్నారు.

## హనుమాన్ ఆలయానికి అనంత్ రెడ్డి విరాళం



**చేవెళ్ల డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి చేవెళ్ల మండల బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి 51,000 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేవాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర స్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ం

## గేటుకు తాళం.. విద్యార్థులు నిరసన



**జగదేవపూర్ 30 డిసెంబర్(ప్రజాజ్యోతి)**
మా టీచర్లన్ మాకే పంపండి వేరే టీచర్లు మాకు వద్దు అంటూ జగదేవపూర్ లోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులు సమ్మెలో ఉండడంతో పాఠశాలలో విద్యాబోధన ఆగిపోయింది. సోమవారం ఎంఈఓ మాధవరెడ్డి ఇద్దరు ఉపాధ్యాయులను కేజీబీవీకి పంపించారు. అక్కడ విద్యార్థులు పాఠశాల లోనికి రాకుండా అడ్డుకున్నారు. కొద్దిసేపు అడ్డుకున్న తర్వాత పాఠశాల ప్రత్యేక అధికారి జోక్యంతో పాఠశాల లోనికి రాణించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్య భోదన నిర్వహించారు. సాయంత్రం తిరిగి వెళ్లే క్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులను బయటకు వెళ్లకుండా గేటు తాళం వేసి గంటపాటు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మా పాఠశాలకు మాకు చదువు చెప్పే ఉపాధ్యాయులనే పంపించాలని కోరారు. ఇతర పాఠశాలల ఉపాధ్యాయులను మా పాఠశాలకు పంపిచొద్దని తెలిపారు.

## అంగనవాడీ కేంద్రంలోనే పౌష్టికాహారం

**జగదేవపూర్ 30 డిసెంబర్(ప్రజాజ్యోతి)**



అంగనవాడీ కేంద్రాలల్లోనే పౌష్టికాహారం లభిస్తుందని అంగనవాడీ సూపర్ వైజర్ భవానీ, రజిత అన్నారు. సోమవారం జగదేవపూర్ మండలంలో బస్వాపూర్ గ్రామంలో అంగనవాడీ కేంద్రంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగనవాడీ కేంద్రాల్లోనే పిల్లలకు, బాలింతలకు, గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం అందుతుందని వివరించారు. ఆరేళ్ల లోపు పిల్లలను అంగనవాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. చిరుధాన్యాలతో ఆరోగ్యమని వివరించారు. పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని వివరించారు. కార్యక్రమంలో పోషణ్ అభియాన్ అధికారి కిరణ్, అంగనవాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కార్మిక సంఘ నాయకులు కొండ్లె హనుమంతరెడ్డి మృతి ప్రజలకు తీరని లోటు

**– బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి**

**హుస్నాబాద్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):**
హుస్నాబాద్ ప్రాంతంలో దాదాపు 40 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా రాజకీయ పార్టీ పరంగా ప్రజలకు అనేక సేవలు అందించి అనారోగ్యం తో మరణించడం చాలా బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను సోమవారం పట్టణ కౌన్సిలర్ గోవిందు రవి తోకలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని ఆదర్శ హమాలీ కార్మిక సంఘానికి 30 సంవత్సరాల పాటు గౌరవ అధ్యక్షులుగా పని చేసి కార్మికులకు అండగా నిలబడి వారి సమస్యల పరిష్కారంకు కోసం కృషి చేశారని అన్నారు. అదేవిధంగా మండల రెడ్డి జెఏసి గౌరవ



అధ్యక్షులుగా కొనసాగుతూ రెడ్డిల సమస్యల పరిష్కారంకు కోసం కృషి చేశారని తెలిపారు.

## జాతీయ రహదారి కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోండి

**– సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరికి విన్నవించిన యువకుడు**

**హుస్నాబాద్, డిసెంబరు 30 (ప్రజా జ్యోతి):**
జాతీయ రహదారి 765 డిజి పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరికి కోహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన యువకుడు ఫిర్యాదు చేశాడు. సోమవారం సిద్దిపేట కలెక్టరెట్ ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ను కలిసిన యువకుడు ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు జరుగుతున్న జాతీయ రహదారి పనులు 2022 సెప్టెంబరులో ప్రారంభం కాగా అప్పటి నుండి రెండేళ్లు గడుస్తున్నా పనుల పట్ల వారు నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరును వివరించారు. కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం వల్ల 2024 మే నెల వరకే 14 మంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ముల్కనూర్, హుస్నాబాద్, కోహెడ, రాజగోపాల్ రావు పేట పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదైనట్లు తెలిసిందని, ఇదిలా ఉంటే రోడ్డు ప్రమాదంలో వందలాది మందికి గాయాలయ్యాయని ఆరోపించారు. అంతే కాకుండా సముద్రాల గ్రామంలోని ఎస్సి కాలనీలో ఎన్నో ఏండ్ల క్రితం నుండి ఉన్న కల్వర్టును అధికారులు అనాలోచితంగా తొలగించి అక్కడ తిరిగి కల్వర్టు ఏర్పాటు చేయకపోవడంతో ఆ కాలనీ వాసులు చిన్నపాటి వర్షానికి సైతం నీళ్లలో బిక్కు బిక్కు మంటూ జీవించారని వర్షంలో మునిగి పోయిన కాలనీ ఫోటోలను కలక్టర్ కు చూపించారు. ఈ సమస్య పరిష్కారం కోసం అధికారులకు, కాంట్రాక్టర్లు చెప్పినా పట్టించుకోలేరని తాత్కాలిక పరిష్కారం కోసం సముద్రాల గ్రామ కార్యదర్శి రేగుల తిరుపతి పంచాయతీ సిబ్బందితో రోడ్డు పక్కన ఉన్న మురుగు కాలువలోకి నీటిని



మళ్లించాడని కానీ ఇది శాశ్వత పరిష్కారం కాదన్నారు. సమస్య పరిష్కారం కోసం తీసేసిన కల్వర్టును తిరిగి నిర్మించాలని కలెక్టరు వివరించారు. జాతీయ రహదారి విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కాంట్రాక్టర్ కు చెప్పుకుందామని ఫోన్ చేస్తే వారిపై పరువునష్టం కేసులు వేస్తామని బెదిరింపులకు దిగుతున్నారన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల తనకు సంబంధించి కారు పాడైపోయి రూ 50వేల వరకు నష్టపోయానని, తన నష్టానికి కారకులైన కాంట్రాక్టర్ తోపాటు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు. అయితే యువకుడి ఫిర్యాదును స్వీకరించిన కలెక్టర్ జాతీయ రహదారి ఈఈ తో విచారణ జరిపించి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వివరించారు.

## చలి తీవ్రత నుంచి నారు మడ్లను జాగ్రత్తలు తీసుకోవాలి

**– నారు మడ్లను పరిశీలిస్తున్న**
**– రాయపోల్ మండల వ్యవసాయ అధికారి నరేష్**

**రాయపోల్ డిసెంబర్ 30 ప్రజాజ్యోతి**



చలి తీవ్రత నుంచి నారుమడులను రక్షించుకునే జాగ్రత్తలు రైతులు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నరేష్ అన్నారు. సోమవారం రాయపోల్ మండలం లింగారెడ్డిపల్లి,అనాజీపూర్ గ్రామలలో వరి నారు మడులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత చలి వాతావరణంలో వరి నారుమడులు చలి తీవ్రత వలన ఎరుపుగా మారటం, ఎదుగుదల సరిగ్గా లేకపోవటం వంటివి కనిపించే అవకాశం ఉంది. కావున రైతులు వరి నారును చలి నుంచి కాపాడుకోవడానికి రాత్రి పూట నీళ్లు తీసి ఉదయం వేడి నీరు పెట్టటం ద్వారా నారు మడిని చలి నుంచి కాపాడుకోవచ్చు. అదే విధంగా రోజు ఉదయం నారు పై భాగాన తాడుతో గానీ కర్రతో గాని కదపటం ద్వారా మంచును తొలగించటం ద్వారా నారు ఎరుపు అవ్వటం తగ్గుతుంది. అదేవిధంగా పాలిథిన్ కవర్ ను నాలుగు కర్రల సహాయంతో నారును కప్పి ఉంచటం ద్వారా చలి తీవ్రత నుంచి నారు మడిని కాపాడుకోవచ్చన్నారు. చలి వలన నారు ఎరుపు అవ్వటం ,ఎదుగుదల సరిగ్గా లేకపోవటం జరుగుతుంది. దీని నివారణ కోసం 19.19.19 ను 5 గ్రాములు లీటరు నీటిలో చెలమిన్ జింక్ సల్ఫేట్ ను 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేస్తే మంచి ఫలితం పొందవచ్చు. కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు నివారణ కోసం నాటు వేసే వారం ముందు ఒక ఎకర నారుమడికి ఒక కేజీ 3 జి గుళికలు మరియు 20–30 గ్రాముల కార్బెండేజిం కలిపి పలుచగా నీరువున్న నారు మడిలో చల్లి రెండు రోజులు నీరు తీయటం పెట్టడం గానీ చెయ్యవద్దు. దీని ద్వారా నాటు వేసిన 20–30 రోజుల వరకు చీడ పీడలను నివారించవచ్చు ఇలాంటి సస్యరక్షణ చర్యలు చేపడితే నారుమడులను రక్షించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పాలనలో కాంగ్రెస్ పార్టీ విఫలం

**– ఉమ్మడి మండల సీనియర్ నాయకులు గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామి**

**రాయపోల్ డిసెంబర్ 30 ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పాలనలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండల సీనియర్ నాయకులు గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామి అన్నారు సోమవారం ఉమ్మడి దౌల్తాబాద్ మండల సీనియర్ నాయకులు వీర నగర్ గ్రామ అధ్యక్షులు ఉప్పర్ స్వామి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడం చాలా బాధాకరమని అన్నారు అదే కాకుండా రైతు రుణమాఫీ రైతు భరోసా రైతులకు అందించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యమని ఆయన విమర్శించారు అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ 6 గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, రైతులను మోసం చేశారని, మహిళలకు నెల నెలా 2500 ఇస్తా అని, ఆడపిల్లల పెళ్లికి



తులం బంగారం, కౌలు రైతులకు భరోసా ఇలాంటి ఎన్నో పథకాల ను ఎన్నికల సమయంలో 420 హామీల ను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ ప్రజల ను మోసపుచ్చుతూ ప్రశ్నించే వారిపై కేసులు పెడుతూ ప్రజల ను తప్పు దోవ పట్టిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ సంవత్సర పరిపాలన లో పూర్తిగా విఫలమైందని దౌల్తాబాద్ మండల ఉమ్మడి సీనియర్ నాయకులు వీరన్నగర్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామి దుయ్యబట్టారు, ఇప్పటికైనా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఇకనైనా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పాలన కొనసాగించాలని అన్నారు

# సీపీఐ కి వందేళ్ల సుదీర్ఘమైన పోరాటాలు చేసిన ఘనత

**– సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**

**చేర్యాల ప్రజాజ్యోతి :**

వందేళ్ళ సుదీర్ఘమైన పోరాటాలు చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంట్ లో పనిచేసిన చరిత్ర తమ పార్టీదేనని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సీపీఐ 100 వసంతాల వేడుకల సందర్భంగా నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో సోమవారం నిర్వహించే బహిరంగ సభకు చేర్యాల మండలం నుంచి సీపీఐ శ్రేణులు వాహనాల్లో తరలివెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో సీపీఐ ఆవిర్భవించిందన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, కార్మిక సమస్యల పరిష్కారంలో సీపీఐ అనేక పోరాటాలు చేసిందని తెలిపారు. నైజాంకు వ్యతిరేకంగా, వెట్టిచాకిరి, దోపిడీ నుంచి విముక్తి కోసం ఉద్యమాలు చేశారని చెప్పారు. సీపీఐ నాయకత్వంలో మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందన్నారు. ఈ బహిరంగ సభలో భవిష్యత్తులో సీపీఐ బలోపేతం, పోరాట కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. తరలివెళ్లిన వారిలో



సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్ మోహన్, డివిజన్ నాయకులు కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, గజ్జల సురేందర్, ఆరుట్ల లింగం, మల్లిగారి నర్సింహులు, కొమ్ముల విజయ, కొత్త మల్లయ్య, లక్ష్మణ్, సత్తయ్య, మహేష్, కనకయ్య తదితరులు ఉన్నారు.

# అబాకాస్‌లో సత్తా చాటిన ఆదర్శ విద్యార్థులు

**కోహెడ డిసెంబర్.30(ప్రజా జ్యోతి)**

కోహెడ మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు జోనల్ స్థాయి అబాకాస్ కాంపిటేటివ్ ఎగ్జామ్‌లో తమ ప్రతిభను చాటుతూ ప్రత్యేక గుర్తింపు పొందారు. కరీంనగర్లో ఆదివారం నిర్వహించిన ఈ పోటీ పరీక్షల్లో జూనియర్స్ విభాగంలో నీల ప్రవీణ ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి అర్హత పొందడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ యశోద శైలజ, కరస్పాండెంట్ యశోద అంజయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో విద్యార్థులు మరింత గుర్తింపు పొందాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థులకు అబాకాస్ పద్ధతిలో మెలకువలు నేర్పిన గణిత ఉపాధ్యాయులు ప్రియాంక, నమిత, దివ్యలను పాఠశాల సిబ్బంది ప్రశంసించారు. అభినందన కార్యక్రమంలో ప్రతిభ చాటిన విద్యార్థులకు అబాకాస్ సంస్థ తరఫున జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందజేశారు. కరస్పాండెంట్ యశోద అంజయ్య మాట్లాడుతూ, ఈ పోటీ పరీక్షలు విద్యార్థుల గణిత నైపుణ్యాలను మెరుగుపరుస్తాయని, భవిష్యత్తులో విద్యార్థులను మరింత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. విద్యార్థుల



విజయానికి పాఠశాల, తల్లిదండ్రుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. విద్యార్థుల గణిత నైపుణ్యాల పట్ల నమ్మకంతో మరింత విజయం సాధించాలనే ఆకాంక్ష వ్యక్తపరిచారు.

# జాతీయ స్థాయి ఫ్లోర్ బాల్ పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు



**దౌల్తాబాద్, డిసెంబర్ 30 ప్రజా జ్యోతి:**

ఆంధ్రప్రదేశ్ ఫ్లోర్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28 నుండి నరసరావు పేట గుంటూరు రోడ్డు కే-రిడ్జి పాఠశాలలో 18వ జాతీయస్థాయి అండర్-17, అండర్-12 బాల బాలికల ఫ్లోర్ బాల్ పోటీలలో దౌల్తాబాద్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు పాల్గొనడం గర్వ కారణ మని స్థానిక విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# నూతన జంటను ఆశీర్వదించిన కేంద్రమంత్రి బండి సంజయ్



**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

ఈనెల 26న వివాహం చేసుకున్న బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నీలం దినేష్-వర్ష జంటను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆశీర్వదించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి తో కలిసి బండి సంజయ్ కుమార్ సోమవారం సిద్దిపేట లోని భారత్ నగర్ ఉన్న నీలం దినేష్ ఇంటికి చేరుకొని నూతన జంటను ఆశీర్వదించారు. సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు విద్యాసాగర్, విభీషన్ రెడ్డి, ఉపేందర్ రావు, గోనె మార్కండేయులు, కోడూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా వైద్య అధికారి డాక్టర్ పల్విన్ కుమార్**

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

జిల్లా వైద్య అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ సోమవారం జిల్లా కార్యాలయంలో, జిల్లాలోని ఐఎంఏ ప్రైవేట్ హాస్పటల్ యాజ మాన్యా లు, వైద్యాధి కారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ప్రతి హాస్పిటల్లో సేవలకు సంబంధించిన సూచిక బోర్డులను తప్పకుండా ప్రదర్శించాలని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అనుసరించి, సేవలు అందించాలని, యాజమాన్యాలు కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేదా రెన్యువల్స్ చేసుకోవాలన్న జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని, ప్రతి నెల హాస్పిటల్ లో నిర్వహించిన వివిధ ఆరోగ్య సేవలకు సంబంధించిన సమాచారాన్ని హెచ్ఐఎంఎస్. పోర్టల్ (ఆన్లైన్) ప్రతి నెల రెండవ తేదీ లోపల సమర్పించాలని, ఆసుపత్రి రిజిస్ట్రేషన్ కానీ స్కానింగ్ మిషన్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ గడువు మూడు నెలల ముందు జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఆస్పత్రుల వైద్య అధికారులు పాల్గొన్నారు.

## జక్లేర్ లో ఆర్టీసీ కార్గో సేవలు ప్రారంభం




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

ప్రజల ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని విధాలుగా అందుబాటులో ఉండేందుకు ఆర్టీసీ కార్గో సేవలను ప్రారంభించినట్లు ట్రాఫిక్ మేనేజర్ ఇషాక్ బిన్ మహమ్మద్ తెలిపారు. సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని జక్లేర్ ఆర్టీసీ బస్సు స్టేజ్ సమీపంలో ఈ ప్రాంత ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండేందుకు ప్రజలు ఆర్టీసీ కార్గో సేవలను వినియోగించుకోవాలన్న ఉద్దేశంతో మహబూబ్ నగర్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఏటీఎం అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఇషాక్ బిన్ మహమ్మద్ ఆర్టీసీ సిబ్బందితో కలిసి కార్గో సేవలను ప్రారంభించడం జరిగింది. జక్లేర్ గ్రామ బస్సు స్టేజ్ సమీపంలో ఆర్టీసీ కార్గో సేవలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు ఆర్టీసీ అధికారులకు ఈ ప్రాంత ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్గో నిర్వాహకుడు కే.వెంకటేష్ గౌడ్, నారాయణపేట డిఎంఈ రవికుమార్, షాద్ నగర్ డిఎంఈ శ్రీనివాస్, మధుసూదన్ గౌడ్, బసవరాజ్, శివకుమార్, వీరేష్, మహదేవ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మర్రి జంగి రెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న నాగం జనార్దన్ రెడ్డి



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

తిమ్మాజిపేట మండలం నేరేళ్లపల్లి గ్రామంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి కీర్తిశేషులు జంగి రెడ్డి దశదిన కార్యక్రమంలో మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి పాల్గొని మర్రి జనార్దన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. నాగం జనార్దన్ రెడ్డి వెంట అర్థం రవి, తిమ్మాజిపేట పాండు, బాలగౌడ్, లక్ష్మయ్య, బోనాసి లక్ష్మయ్య, రామ్మోహన్ రెడ్డి, సుభాష్, కురుమయ్య, రాజవర్ధన్ రెడ్డి ఉన్నారు.

## కోదండపురం యూత్ కు క్రికెట్ కిట్టును అందజేసిన వెంకటేష్

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 30 :**



ఎర్రవల్లి మండల పరిధిలోని కోదండపురం గ్రామ యువతకు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్.ఎ.సంపత్ కుమార్ ఏఐసీసీకార్యదర్శి ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందె బోయిన్ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింహ నాయుడు. పుల్లారెడ్డి.తిరుపతి. మందశేంకర్.ఆంజనేయులు.యువత తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ నుండి గద్వాల్ కు వెళ్లే రహదారిని బాగు చేయండి

- ఎన్ని మారిన ఇటుక బట్టీల యజమానుల తీరు మారదు.. కాట్రేవుపల్లి, రాయికోడ్,రుద్రసముద్రం గ్రామాల తలరాతలు మారవు
- తెలంగాణ ఉద్యమ నాయకుడు రుద్రసముద్రం రామలింగం
- గత రెండు సంవత్సరాల నుంచి ఆ రోడ్డుల మరమ్మతును పట్టించుకోరా...
- నిత్యం ప్రయాణికులకు నరకయాతన




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):**

గత నాలుగు నెలల ముందు వర్షాకాలంలో మక్తల్ మండలం కాట్రేవుపల్లి, రాయికోడ్ గ్రామాల ప్రజలు రైతులు ఇటుక బట్టీల నుంచి అధిక లోడుతో వచ్చే లారీల వల్ల రోడ్డు గుంతల మయంగా మారి ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని నిరసనలు చేపడితే అధికారులు కలెక్టర్ దృష్టికి వెళ్లకుండా 20 రోజుల గడువు ఇవ్వమని ఇటుక బట్టీల యజమానులతో మాట్లాడి తూతూ మంత్రంగా అట్టి రోడ్డును వేసి చేతులు దులుపుకున్న వైనం చూస్తున్నాం ఇదిలా ఉంటే మక్తల్ నుంచి ప్రతినిత్యం కర్నూలు గద్వాల్ జూరాల ఆత్మకూరుకు చాలామంది ప్రజలు వెళ్లి వస్తూ ఉంటారు అయితే దండు నుంచి జూరాల వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతింది దానిని పట్టించుకునే నాధుడే లేడా అని రుద్రసముద్రం రామలింగం అధికారులను ప్రశ్నించారు. ప్రతినిత్యం దండు గ్రామ సమీపంలోని కాట్రేవుపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఎలాంటి అనుమంతులు లేకుండా వెలసిన ఇటుక బట్టీల నుండి అధిక లోడుతో ఉన్న బండ్లు తిరగడం వల్ల దండు సమీపంలో రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది రాత్రి సమయంలో 2 వీలర్ నడపాలంటే చాలా భయమేస్తుంది అదే విధంగా అనేకసార్లు చాలా మంది ప్రజలు అదుపుతప్పి కింద పడ్డ రోజులు కూడా ఉన్నాయి. ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగినా లేదా మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సకు రావాలన్న మరీ ముఖ్యంగా ప్రసవం సమయంలో గర్భిణీ స్త్రీలను తీసుకువెళ్లేందుకు తమ గ్రామాలకు అంబులెన్స్ రావాలంటే అధ్వానంగా మారిన రోడ్ల కారణంగా గ్రామాలకు అంబులెన్స్ రావడానికి గంట సమయం పడుతుందని అందువల్ల కొన్నిసార్లు ఊహించని సంఘటనలు చోటు చేసుకున్నాయని రుద్రసముద్రం రామలింగం మండిపడ్డారు. ప్రభుత్వాలు మారుతున్న ఈ గ్రామాల ప్రజల బతుకులు మాత్రం మారడం లేదని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఈ గ్రామాల ప్రధాన సమస్యలైన ఈ రోడ్లను బాగు చేసి పరిష్కారం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి తక్షణమే రోడ్ల మరమ్మతు పనులు ప్రారంభించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటయ్య, బాల్రెడ్డి, నర్సింలు, రాజేందర్, వెంకటేష్, సూరి పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్






**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్30:**

నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, మాదకద్ర వ్యాల వల్ల కలిగే అనర్థాలపై జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మాదకద్రవ్యాల నిషేధ( నార్కోటిక్ (డ్రగ్స్ )పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు... జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేశారా? లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. యాంటీ డ్రగ్ కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.ఉన్నత పాఠశాల లోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ.. జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఇటీవలే కోస్గి పట్టణంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిషేధం పై విద్యార్థులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గతంతో పోలిస్తే డ్రగ్స్ కేసులు చాలా తక్కువ అయ్యాయని ఆయన తెలిపారు. టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు డ్రగ్స్ పై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టడం జరిగిందని డిఎస్పీ వివరించారు. కేవలం పోలీసు శాఖ మాత్రమే కాకుండా ఆబ్కారీ శాఖ అధికారులు కూడా మాదకద్రవ్యాల నిషేధంపై కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంటర్ ఎడ్యుకేషన్ అధికారి నేతృత్వంలోనూ ఉన్నత పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా వైద్యశాఖ అధికారులు సైతం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల నెలవారి సమావేశాలలో డ్రగ్స్ నిషేధం గురించి తెలిపి క్షేత్రస్థాయిలో వారి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జాబ్ మేళాలలో, యూత్ క్లబ్ల సమావేశాలలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.ఇక ముందు జరిగే యాంటీ నార్కోటిక్ సమావేశాలకు ఆయా శాఖల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిషేధంపై నిర్వహించిన కార్యక్రమాల నివేదికను తయారు చేసి తీసుకు రావాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆబ్కారీ శాఖ అధికారి అశోక్ కుమార్ ఇటీవలే పట్టుకున్న ఆల్ఫాజోలం గురించి కలెక్టర్ కు తెలుపుతూ.. 2015 (గత పదేళ్ల )తర్వాత మళ్ళీ ఆల్ఫా జోలం కేసు నమోదు అయిందని తెలిపారు. మాదకద్రవ్యాలను జిల్లాలో పూర్తిగా నిషేధించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామచంద్రనాయక్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, డిఇఓ గోవిందరాజులు, డిఐఈఓ సుదర్శన్, ఆర్టీవో మేఘా గాంధీ, వైద్య ఆరోగ్యశాఖ అధికారి, సి సెక్షన్ అధికారిణిలు పాల్గొన్నారు.

# మాంటిస్సోరిలో ఫన్ గేమ్ వేడుకల సందడి

**అలంపూర్,డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):**

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో అదివారం నైట్ విద్యార్థులు ఫన్ గేమ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల గ్రౌండ్ లో విద్యార్థుల ఆటపాటలు ఉత్సాహభరితమైన వాతావరణాన్ని సంతరించుకుంది. మ్యూజికల్ చైర్స్ పలు సృజనాత్మకత ఆటలు నిర్వహించబడ్డాయి. ప్రతి గేమ్ లో విద్యార్థులు తమ ఉత్సాహాన్ని, సృజనాత్మకతను ప్రదర్శించి అందరినీఆకట్టుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నాగలక్ష్మి ఫన్ గేమ్ వేడుకలకు ప్రారంభించి విద్యార్థులను ప్రోత్సహిస్తూ మాట్లాడారు. ఈ తరహా ఆటలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొంది ంచడంలో తో పాటు విద్యార్థుల మదిలో సృజనాత్మకతను జోడించడంలో



కీలకమైనవిగా ప్రధానోపాధ్యాయురాలు తెలియజేశారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు వివిధ ఆటల్లో పాల్గొని వేడుకను మరింత రంగు రంగులుగా మార్చారు. విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. వేడుకల విజయవంతం కోసం కృషి చేసిన అందరికీ పాఠశాల డైరెక్టర్ కె. యన్. వి. రవి ప్రకాశ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి

-విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

-గర్భిణీ స్త్రీలకు టీకాలు సకాలంలో వేయాలి

-రక్తపోటు వ్యాధిగ్రస్తులకు నెల పరిక్షలు చేయాలి

-జిల్లా వైద్యాధికారి కే వి.స్వరాజ్యలక్ష్మి

**నాగర్ కర్నూల్,(టౌన్)డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

ఆరోగ్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా విద్యాధికారి కే.స్వరాజ్యలక్ష్మి అన్నారు.సోమవారం అచ్చంపేట ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కేవీ. స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్రాంతీయ డివిజన్ పరిధిలోని వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని విధుల పట్ల నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తప్పవని 100% లక్ష్యసాధన దిశగా పనిచేయాలని గర్భిణీ స్త్రీ లను 12 వారాలలోపే నమోదు చేసుకోని గర్భిణీలకు మూడవ, నాలుగవ పరీక్షలు తప్పనిసరిగా గైనకాలజిస్ట్ డాక్టర్స్ చేయించాలని 102 వాహన సేవలను గర్భవతుల కోసం వినియోగించు కోవాలని, ముందస్తుగా గుర్తించి వారు సురక్షిత



మాతృత్వం పొందే వరకు ప్రత్యేక ఫాలో ఆఫ్ చేయాలన్నారు. ముఖ్యంగా రవాణా సౌకర్యం లేని చెంచు పెంటల్లోని గర్భవతులను ప్రశవ తేది కంటే పది రోజుల ముందే ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి అడ్మిట్ చేయాలన్నారు. వందరోజుల కార్యక్రమంలో ప్రజలకు క్షయ వ్యాధి లక్షణాలు నివారణ, చికిత్స గురించి అవగాహన కల్పించాలని అనుమాని తులందరికి పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్లు రవికుమార్ నాయక్, కృష్ణమోహన్, తారా సింగ్, డిపిఓ రేనయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# మాంటిస్సోరి పాఠశాలలో ఇంగ్లీషు నైట్ సాంస్కృతిక వేడుకలు

**అలంపూర్, డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):**




జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మాంటిస్సోరి పాఠశాలలో సోమవారం వింటర్ ఫెస్ట్ వేడుకల్లో భాగంగా సోమవారం ఇంగ్లీష్ నైట్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఇంగ్లీష్ నైట్ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు పి.నాగలక్ష్మి పాఠశాల డైరెక్టర్ కె.ఎన్.వి.రవి ప్రకాష్ లు ముఖ్య అతిథులుగా హాజరైతారు. విద్యార్థులకు ప్రోత్సాహ కరమైన ఉపన్యాసాలు అందించారు .వేడుకల్లో విద్యార్థులు వారి సృజనాత్మక తను, భాషా నైపుణ్యాలను జోడించి అనేక కళారూపాలను ప్రదర్శించారు. ఇంగ్లీష్ నాటికలు, పాటలు, డ్యాన్సులు అత్యంత ఆకర్షణీయంగా సాగాయి. విద్యార్థుల ప్రదర్శనల్లో సమాజానికి సంబంధించిన అంశాలపై చైతన్యం కలిగించే సందేశాలను అందించడం విశేషం. ఇంగ్లీష్ నాటికలు : విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు నేటి సమాజ సమస్యలను స్పృశిస్తూ, తాత్కాలిక పరిష్కారాలు చూపించే విధంగా ఉన్నాయి. ఇంగ్లీష్ పాటలు : ప్రసిద్ధ ఇంగ్లీష్ పాటలను అందంగా ఆలపించారు. ఇంగ్లీష్ డ్యాన్సులు : విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్సులు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు పి.నాగలక్ష్మి మాట్లాడుతూ, ఇంగ్లీష్ భాష నైపుణ్యాలను అలవర్చుకోవడం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు భాషపై విశ్వాసం కలిగించడంలో సహాయపడతాయని అన్నారు.బోధనలో నూతన పద్ధతులను ప్రవేశపెడుతూ విద్యార్థులకు మరింత అనుకూలమైన వాతావరణం కల్పించడంపై దృష్టి సారిస్తున్నామన్నారు. పాఠశాల డైరెక్టర్ కె.ఎన్.వి.రవి ప్రకాశ్ మాట్లాడుతూ ఇంగ్లీష్ భాషలో నైపుణ్యాలు విద్యార్థుల జీవితంలో అవకాశాలను విస్తృతం చేస్తాయని, ఇలాంటి కార్యక్రమాలు వారికి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషిచేసిన ఉపాధ్యాయులు, సిబ్బంది, మరియు విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)**

ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బాదావత్ వసంతోష్ అధికారులను ఆద శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రజా వాణికి కార్యక్రమానికి 26 ఫిర్యాదులు వచ్చాయని అధికారులు తెలిపారు.వివిధ ప్రాంతల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సీతారామా రావ్ లకు విన్నవిస్తూ అర్జీలను అందించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటిక ప్పుడు పరిశీలించి వెంటనే పారష్కరించాలని కలెక్టర్ అధి కారులను ఆదేశించారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన:పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్ 30:**

నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధి దారుల కుటుంబ సభ్యులకు పిఏసిస్ చైర్మన్ నర్సిములు అందజేశారు. మద్దూర్ కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో మద్దూరు మండల పరిధిలోని 20 మందికి గాను 10 లక్షల 28 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. హాన్యా నాయక్ గ్రామ పరిధిలోని సలోని తండ గ్రామానికి చెందిన రుక్మిణి బాయికి మంజూరైన రూ.50వేల ఎల్వోసీ లెటర్ను కుటుంబ సభ్యులకు అందజేశారు. ముఖ్యమంత్రి సిఎంఆర్ఎఫ్ చెక్కులు పేద ప్రజలకు వరం లాంటిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి, విరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్ 30:**

నారాయణపేట జిల్లాలో ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి కలెక్టర్ సిక్త పట్నాయక్ దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ ప్రజావాణి, కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగామొత్తం 39 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమావేశ మందిరం లోనే అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, ఏవో జయసుధ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి సన్మానం




(ప్రజా జ్యోతి) ప్రతినిధి/డిసెంబర్/30

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సన్మానం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ తుక్కుగూడలో నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో కృష్ణ మండలం ముడుమాల విద్యార్థి పరశురాములు మూడవ స్థానంలో నిలిచాడు ఈ సందర్భంగా ముడుమాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల బృందం పరశురాములకు సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ పరిశ్రమలు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు సహకరించాలి

డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి):



కృష్ణ మండలం పరిధిలోని గుడెబల్లూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఇంటి ఇంటి సర్వే ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారు లందరు ఈ సర్వేకు సహకరించాలని ఎంపీడీవో జానయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేదల కోసం ప్రజా పాలనలో భాగంగా దరఖాస్తులు పెట్టుకున్న లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి సర్వే నిర్వహిస్తున్నాము మాకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు ఎలాంటి అపోహలకు పోవద్దని సర్వే సిబ్బందికి పూర్తి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య కోరారు.

# పాముకాటుతో యువ రైతు మృతి

నాగర్ కర్నూలు జిల్లా....



పెద్దకొత్తపల్లి మండలం పెద్దకర్పాముల గ్రామంలో పాముకాటుతో యువ రైతు మృతి చెందిన ఘటన ప్రతి ఒక్కరిని కలిసి వేసింది. గ్రామస్థుల వివరాలు.. నాగపూరి శివ కూలీ, వ్యవసాయ పని చేసుకునేవాడు. ఉదయం పని నిమిత్తం పొలంలోకి వెళ్ళగా పాముకాటుకు గురయ్యాడు. గమనించిన కుటుంబికులు నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. శివకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని తనఖీ చేసిన ఐజీ రమేష్ నాయుడు

నాగర్ కర్నూల్, డిసెంబర్ 30 ప్రజా జ్యోతి



నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ఐజి రమేష్ నాయుడు సోమవారం జిల్లా ఎస్పీ సమక్షంలో తనకి నిర్వహించారు. కార్యాలయం లో ఉన్న అన్ని వింగ్స్ లను, రికార్డులను తనకి చేసి సంతృప్తి వ్యక్తం చేసి, రికార్డులను ఇదేవిధంగా కొనసాగించాలని జిల్లా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్30:



నారాయణపేట జిల్లాలో గుర్తించిన ప్రాంతాలలో నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన డి.ఎల్.ఎస్.సి( డిస్టిక్ లెవెల్ స్యాండ్ కమిటీ) సమావేశం ఏర్పాటు చేశారు.మాగనూర్ మండలం అడవి సత్యవార్ కు చెందిన నలుగురు రైతులు,వర్కూర్ కు చెందిన మరో రైతు తమ పట్టా భూముల నుంచి ఇసుకను తొలగించాలని దరఖాస్తు చేసుకోగా సోమవారం నాటి సమావేశంలో ఆ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఇసుక తరలింపు విషయంలో మైనింగ్, రెవెన్యూ, భూగర్భ జల శాఖ,సర్వే ల్యాండ్, నీటి పారుదల,వ్యవసాయ శాఖల అధికారుల నివేదికలు,అభిప్రాయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో మైనింగ్ ఏడి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు ఇచ్చిన నివేదికలన్ని సరిగ్గా ఉన్నాయని,దరఖాస్తుదారుల పట్టా భూముల నుంచి ఇసుక తొలగించేందుకు అనుమతులు ఇవ్వ వచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. అన్ని శాఖల అధికారులు రిపోర్టుల ఆధారంగా అనుమతికి కలెక్టర్ అంగీకారం తెలిపారు. అయితే టీజీఎండీసీ ద్వారా ఆయా భూములలో ఉన్న ఇసుకను తరలించేందుకు ఎన్ని వాహనాలు అవసరమవుతాయని, ఎన్ని రోజుల సమయం పడుతుందని అధికారులతో చర్చించారు. తీసుకొని తరలించే ప్రాంతాలలో సీసీ కెమెరాలు, వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అయితే రెవిన్యూ, నీటిపారుదల శాఖ, పంచాయతీ కార్యదర్శులతో కలిపి ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటుచేసి ఇసుక తరలింపు పై పర్యవేక్షణ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో రామచందర్ నాయక్, డి.ఎస్.పి. నల్లపు లింగయ్య భూగర్భ జల వనరుల శాఖ అధికారిని రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, ఆర్టీవో మేఘా గాంధీ,నీటిపారుదల శాఖ జిల్లా అధికారి బాలరాజ్, డి ఈ ఈ సురేష్,టీజీఎండిసి అధికారి రంగారెడ్డి, మక్తల్, మాగనూరు తహాసిల్దార్లు, ఎస్.ఐ.లు, కలెక్టరేట్ లోని సంబంధిత సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులకు కృషి చేయాలి

## - తపస్ క్యాలెండర్ ఆవిష్కరణలో కలెక్టర్

నాగర్ కర్నూల్, డిసెంబర్ 30 ప్రజా జ్యోతి



జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు రానున్న పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని,పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం తపస్ జిల్లా అధ్యక్షుడు దెంది రాజారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఏ. రమేష్ కుమార్, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనమోని శేఖర్,రాష్ట్ర,జిల్లా బాధ్యులు, మండల శాఖ బాధ్యులు,తపస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువతీ,యువకుల ఆత్మహత్య ప్రేమ వ్యవహారమే కారణమా

జడ్చర్ల డిసెంబర్ 30 (ప్రజా జ్యోతి)





నియోజకవర్గంలో నవాబుపేట మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన చాకలి అంకిత (18) అనే యువతి, అదే గ్రామానికి చెందిన రెడ్డిపల్లి చందు కుమార్ (20) అనే యువకుడు ఆదివారం వేరువేరు చోట్ల వేరువేరు సమయాల్లో ఆత్మహత్యలు చేసుకున్నారు. అంకిత తన తల్లిదండ్రులు సుజాత,ఆంజనేయులు, తన సోదరుడు నందు పని నిమిత్తం పర్వతాపూర్ మైసమ్మ దేవాలయం వద్దకు వెళ్లగా మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి చీర కొంగుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. చందు కుమార్ అదే రాత్రి ఊరు బయట గల చెట్టుకు కరెంట్ వైర్ తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు పాల్పడిన అంకిత మహబూబ్ నగర్ ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుండగా చందు కుమార్ మహబూబ్ నగర్ లోని వాసవి డిగ్రీ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. వేరువేరు సంఘటనల్లో యువతీ,యువకులు ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడడంతో వారి ఆత్మహత్యలకు ప్రేమ వ్యవహారమే కారణమై ఉండవచ్చుననే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అంకిత ఆత్మహత్యకు పాల్పడిన రోజే చందు కుమార్ ఆత్మహత్యకు పాల్పడడం తో వారి మధ్య ప్రేమ వ్యవహారమే ఆత్మహత్యలకు దారితీసి ఉండవచ్చునని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇరు కుటుంబాల వారు కూడా తమ పిల్లల మృతికి ఫిర్యాదు దారులు తమ ఫిర్యాదులలో ఎలాంటి కారణాలు పేర్కొనలేదు .గాఢంగా ప్రేమించుకున్న వారిద్దరి మధ్య మనస్పర్థలు నెలకొనడం వల్లనే అంకిత క్షణికావేశానికి గురై ఆత్మహత్య చేసుకుని ఉంటుందని, ఆమె ఆత్మహత్య చేసుకోవడం వల్ల తనకు ఇబ్బందులు ఏర్పడతాయనే ఉద్దేశంతో చందు కుమార్ ఆత్మహత్య చేసుకుని ఉంటాడని గ్రామస్తులు భావిస్తున్నారు. ఒకే రోజు గ్రామంలో ఇద్దరు యువతీ,యువకులు ఆత్మహత్యలకు పాల్పడడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఇరువురి అంత్యక్రియలు సోమవారం గ్రామంలో వారి,వారి బంధువులు తమ తమ సాంప్రదాయాల ప్రకారం నిర్వహించారు. వారి అంత్యక్రియలు పూర్తయినా ఇరు కుటుంబాల మధ్య ఎలాంటి గొడవలు చోటు చేసుకోకపోవడంతో ఈ వ్యవహారాన్ని గోప్యంగా ఉంచడానికే ఆ విధంగా ఆ యువతీ,యువకుల కుటుంబాల వారు వ్యవహరించినట్లుగా గ్రామంలో గుసగుసలు వినిపించాయి. అందువల్ల వారి ప్రేమ వ్యవహారంలోని మనస్పర్థలే వారిని బలిగొన్నట్లుగా గ్రామస్తులు భావిస్తున్నారు. యువతి యువకుల బంధువుల ఫిర్యాదుల మేరకు కేసులను నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.

# ఫార్మా రద్దుకు మీగొంతుకై ముఖ్యమంత్రి కి విన్నవించాము

**-రైతులకు అండగా నిలిచేది ఎర్రజెండా లే**
**-కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో ఫ్రీబస్సు తప్ప మరేది అమలుకు నోచుకోలేదు**
**-రాజ్యాంగ నిర్మాత ను అవమానించేందుకు బిజెపి కుట్రపన్నుతోంది**
**-హాకీంపేట్ రైతుల తో సిపిఎం కార్యదర్శి మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్ర**



**కొడంగల్ డిసెంబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు ప్రభుత్వ భూములు తీసుకోవాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ రైతుల భూములను తీసుకోరాదనీ సోమవారం హాకీంపేట్ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఫార్మా కంపనీ ఏర్పాటు విషయంలో ప్రభుత్వ అధికారులకు రైతులకు మధ్యజరిగిన ఘటనలో ప్రభుత్వం వాస్తవాలు తెలుసుకోకుండా ఇక్కడి రైతులను అక్రమంగా అరెస్టులు చేసి జైల్లో బంధించారనీ, కొంతమంది రైతులను విడుదల చేసి ఇంకొంతమంది రైతులను ఇంకా జైల్లో నే నిర్భందించారనీ, జైల్లో ఉన్న వారిని కూడా వెంటనే విడుదల చేసి, రైతుల పై కేసులు కొట్టివేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లఘుచర్ల ఘటన తర్వాత సిపిఎం వామపక్షాలు ఈప్రాంతంలో పర్యటించి వాస్తవాలను గ్రహించి, ముఖ్యమంత్రి తో చర్చలు జరిపిన అనంతరం ఫార్మా రద్దుకు ప్రభుత్వం అంగీకరించిందనీ, ఇది ప్రజలందరీ విజయంగా తెలిపారు. ఫార్మా రద్దు చేసిన ప్రభుత్వం మరుక్షణమే ఇండస్ట్రీయల్ కారిడార్ నెలకొల్పి ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి ప్రాంతం అభివృద్ధి చేస్తామంటున్న ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు వ్యవసాయ యోగ్యమైన, ఏడాదికి రెండుపంటలు పండించే భూములు తీసుకోరాదనీ, కోడంగల్ లో సీలింగ్ భూమి 1156 ఎకరాలు ఉందని, అలాంటి భూములు వాడుకోవాలని అవసరమైతే ముఖ్యమంత్రి తో మరోసారి చర్చలు జరపడానికి వెనకాడబోమనీ స్పష్టం చేశారు. ఎక్కడ భూపోరాటాలు జరిగిన, ఎక్కడ పేదలకు భూపంపకాలు జరిగిన, ఎక్కడ భూమి అన్యాక్రాంతం జరిగిన అక్కడ ఎర్రజెండా ముందుంటదనీ, రైతుల పక్షాన నిలబడేందుకు ఎర్రజెండా లు ముందుంటాయనీ అన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఎన్నెన్నో హామీలను ఇచ్చి,ప్రజలను మభ్యపెడుతూ, అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలిస్తామనీ హామీ ఇచ్చారనీ, ఏడాది గడిచిపోయింది కానీ నిరుద్యోగులకు రెండులక్షల ఉద్యోగాలు ఇవ్వలేదని, ఒక్క ఫ్రీ బస్సు తప్పా మరే హామీ అమలుకు నోచుకోలేదనీ ఎద్దేవా చేశారు. భారత రాజ్యాంగం వల్లనే దేశంలోని అన్ని వర్గాల వారికి విద్య, ఉద్యోగం, రిజర్వేషన్లు, స్వేచ్ఛ, సమానత్వం అందుతున్నాయనీ, భారత రాజ్యాంగం అందించిన హక్కుల వల్ల సమాజం చైతన్య మయ్యి, ప్రశ్నించే గొంతుకలుగా ఎదుతుంటే జీర్ణించుకోలేనీ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాతను అవహేళన చేసేందుకు కుట్రపన్నుంతుందనీ అన్నారు.మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్ ను అవమానించారని,తక్షణమే ప్రధాన మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు అసెంబ్లీ ఎన్నికల్లో మద్దుతునిచ్చామనీ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే గద్దెదించేందుకు మరోపోరాటానికీ వెనకాడబోమనీ అన్నారు.సర్వేనంబర్ 252లో అక్రమ పట్టాలు తొలగించాలి ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు హాకీంపేట్ గ్రామంలోని లావునిపట్టా పట్టా సర్వేనంబర్ 252లో అక్రమ పట్టాలు ఉన్నాయని, అక్రమ పట్టాలు తొలగించాలని రైతులు తమ్మినేని వీరభద్రం కు వినతిపత్రం అందజేశారు. అక్రమ పట్టాలు తొలగించేందుకు, ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు రైతుల భూముల జోలికి వెళ్ళరాదనీ మరోసారి ముఖ్యమంత్రి ని కలిసి చర్చిస్తామని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జాన్ వెస్లీ, నర్సింగ్ రావు, ఆర్.వెంకట్రాములు, గిరిజన వ్యవసాయ సంఘం నాయకులు శ్రీరాములు,మహబూబ్ నగర్, నారాయణ పేట, వికారాబాద్ జిల్లా ల కార్యదర్శులు రాములు, గోపాల్, మైపాల్, సిపిఎం నాయకులు బుస్స చంద్రయ్య, రామకృష్ణ, శ్రీనివాస్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు సతీష్, అక్బర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# మందు బాబులకు ఎస్సై వెంకట్ రెడ్డి ముందస్తు హెచ్చరిక



**- 31ఫస్ట్ రాత్రి హద్దు మీరితే కఠీన చర్యలు తప్పవు**
**- 31 ఫస్ట్ రాత్రి నాలుగు చోట్ల డ్రంకన్ డ్రైవ్ చెకింగ్**
**- మనిషి జీవితం రోజుతో ఐపోదు ఇంకా చాలా కాలం ఉంది**
**- యువత జాగ్రత్తాగా నడుచుకోవాలి ఎస్సై వెంకట్ రెడ్డి**

**సిర్గాపూర్ డిసెంబర్ 30(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్లో సోమవారం ఎస్సై వెంకట్ రెడ్డి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ప్రజలకు, మందుబాబులకు ముందస్తు హెచ్చరిక జారీ చేశారు. అదే విధంగా 31ఫస్ట్ డిసెంబర్ రాత్రి ఎవరైనా మద్యం సేవించి హద్దు మీరి ప్రవర్తించిన, స్కూల్స్, టెంపుల్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో, బహిరంగ



ప్రదేశాల్లో ఎవరైనా మద్యం తాగినా, రోడ్లపైన కేకులు కట్ చేసుకుంటూ న్యూసెన్స్ ప్రజలకు ఇబ్బంది కలిగించిన, డీజేలు పెట్టీ న్యూసెన్స్ చేసినా, హద్దు మీరి ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. 31 ఫస్ట్ రాత్రి మంగళవారం రోజు రాత్రి నాలుగు చోట్ల స్పెషల్ డ్రంకన్ డ్రైవ్ చెకింగ్ చెయ్యడం జరుగుతుందన్నారు. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపి పట్టు బడితే కేసు నమోదు చేసి వాహనం సీజ్ చేస్తామన్నారు. అలాగే మనిషి జీవితం ఒక్క రోజు తోటి అయిపోదు ఇంకా చాలా కాలం ఉందని గుర్తు చేశారు. అందుకే యువత జాగ్రత్తాగా నడుచుకోవాలని ఎస్సై వెంకట్ అన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాగేశ్వరరావు మృతి

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 30 ప్రజా జ్యోతి**



నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఔదేకార్ నాగేశ్వరరావు సోమవారం మృతి చెందారు. నాగేశ్వర్ రావు అంత్యక్రియలు మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు నాగర్ కర్నూల్ జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి నాగేశ్వరరావు మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు.

## మాజీ ఎంపీటీసీ చెన్నయ్య కుటుంబాన్ని పరామర్శించిన నాగం జనార్దన్ రెడ్డి



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 30 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలో మాజీ ఎంపీటీసీ చెన్నయ్య గత కొద్ది రోజుల క్రితం యాక్సిడెంట్లో మరణించడం తో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి సోమవారం చెన్నయ్య నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

## బీసీ రిజర్వేషసన్ల పై మాట్లాడే అర్హత కవితకు లేదు

**-బీసీ సంఘం అధ్యక్షుడు కాళ్ళ నిరంజన్**



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 30 ప్రజా జ్యోతి**

బీసీ రిజర్వేషన్లపై మాట్లాడే అర్హత ఎమ్మెల్సీ కవితకు లేదని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాళ్ళ నిరంజన్ అన్నారు.సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ సంఘం కార్యాలయంలో బీసీ సంఘం నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో లోకల్ బాడీల్లో బీసీ రిజర్వేషన్లను అన్యాయంగా తగ్గించింది కేసీఆర్ రే అని బీసీ రిజర్వేషన్లపై మాట్లాడి నైతిక హక్కు ఎమ్మెల్సీ కవితకులేదని,టిఆర్ఎస్ ప్రభుత్వంలో 2014లో చేసిన సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ఏమైందని,10 ఏళ్లు అయినా ఆలెక్కలు బయట పెట్టకుండా మోసం చేసి ఇప్పుడు కుల గణనపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బి ఆర్ ఎస్ పార్టీ ప్రెసిడెంట్ పదవి బీసీలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గౌడుగు శివ, రాజు, మౌలానా,నవీన్, చైతన్య,మహేష్,సుధాకర్ గౌడ్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

# డైమండ్ ఫెస్టివల్స్ ప్రారంభం .. వజ్రాలపై 25 శాతం తగ్గింపు

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ప్రత్యేక ఆఫర్లతో మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ లో 'మైన్ డైమండ్ ఫెస్టివల్' ప్రారంభం కానుంది అని అన్నారు19-డిసెంబర్-2024: బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా పేరుగాంచిన మలబార్ గోల్డ్ డైమండ్స్, 'మైన్ డైమండ్ ఫెస్టివల్'ను ఆవిష్కరించింది. మలబార్ ప్రత్యేక బ్రాండ్ మైన్' డైమండ్స్ నుండి అత్యుత్తమ వజ్రాభరణాలను ప్రదర్శించే ఈ ఫెస్టివల్, ఈ సంవత్సరం డిసెంబర్ 07 నుండి 2025 జనవరి 12 వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ షోరూముల్లో నిర్వహించబడుతుంది తెలిపారు మైన్ డైమండ్ ఫెస్టివల్' సందర్భంగా, వజ్రాల విలువపై 25% వరకు తగ్గింపును ఆస్వాదించడానికి మరియు పాత మైన్ డైమండ్ ఆభరణాల మార్పిడిపై నూరు శాతం మార్పిడి విలువను పొందడానికి వినియోగదారులకు ప్రత్యేక అవకాశాన్ని పొందుతారు. తమ కస్టమర్లకు సాటిలేని విలువను అందిస్తూనే వజ్రాల ప్రకాశాన్ని మరియు ఆభరణాల అందాలను వేడుకగా జరుపుకోవడానికి, మలబార్ ఈ ఫెస్టివల్ రూపొందించింది అని అన్నారు మిరుమిట్లుగొలిపే సాలి టైర్లు, సొగసైన పార్టీ వేర్, వెర్సటైల్ క్యాజువల్ పీసెస్ మరియు అద్భుతమైన వివాహ ఆభరణాల ఎంపికలతో సహా అద్భుతమైన వజ్రాభరణాల శ్రేణిని ఈ మైన్ డైమండ్ ఫెస్టివల్ అందిస్తుంది. విభిన్న అభిరుచులు మరియు వివిధ సందర్భాలకు సరిపోయే ఈ సేకరణల్లో స్టేట్మెంట్ నెక్లెస్లు, మిరుమిట్లు గొలిపే చెవి పోగులు, సున్నితమైన స్టడ్స్ మరియు టైమ్ లెస్ రింగ్స్ ఉన్నాయి. అన్ని వయసుల వారికి మరియు విభిన్న అభిరుచులు కలిగిన కస్టమర్లకు మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ యొక్క విస్తృతమైన మరియు ప్రత్యేకమైన ఎంపికలు ఈ ఫెస్టివల్ లో అందుబాటులో ఉంటాయి. భారతదేశంలో విశ్వసనీయ మరియు అందరూ ఇష్టపడే ఆభరణాల బ్రాండ్ 'మైన్' నిలిచింది. ఈ సందర్భంగా, మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ తమ ఉత్సాహాన్ని పంచుకుంటూ, చక్కదనం మరియు ప్రత్యేకత రూపుదిద్దుకున్న ఆభరణాలను అందించడం కోసం అచంచలమైన మా ప్రయత్నంలో భాగంగా, మా వజ్రాభరణాల సేకరణల యొక్క అసమానమైన వైభవాన్ని ఆస్వాదించడానికి మా కస్టమర్లను ఆహ్వానిస్తున్నాము. అత్యంత ఖచ్చితత్వంతో రూపొందించబడిన ఈ ఆభరణాలు కేవలం అలంకరణ మాత్రమే కాకుండా, ప్రేమ, నిబద్ధత మరియు మరపురాని సుమధుర క్షణాలను అందిస్తాయి. కలకాలం నిలిచిపోయే వజ్రాల ఆకర్షణతో, జీవితంలోని అసాధారణ క్షణాలకు మెరుపులు జోడించాలనే మా లక్ష్యానికి, నాణ్యత మరియు ఖచ్చితత్వం పట్ల మాకున్న అంకితభావానికి 'మైన్ డైమండ్ ఫెస్టివల్ ఒక నిదర్శనం." అన్నారు. మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ సంస్థ ప్రారంభం నుండి పాటిస్తున్న పారదర్శకత, శ్రేష్ఠత మరియు నమ్మకం యొక్క వారసత్వాన్ని కొనసాగిస్తూ, వజ్రాభరణాల పట్ల కూడా అదే నిబద్ధత పాటిస్తుంది. మలబార్ బ్రాండ్ తమ ప్రామిసెస్ ను సమర్థిస్తూ, ప్రతి ఆభరణం బాధ్యతాయుతమైన మూలాల నుండి సేకరించబడిన, ధృవీకరించబడిన వజ్రాలతో రూపొందించబడిందని మరియు 28 దశల్లో నాణ్యత పరీక్షలకు లోనవుతుందని నిర్ధారిస్తుంది. ఈ కఠినమైన ప్రక్రియల్లో ఉత్తీర్ణత సాధించిన తర్వాత, ప్రతి ఆభరణానికి జి ఐ ఏ లేదా ఐ జి ఐ సర్టిఫికేట్ లభిస్తుంది, ఇది అత్యుత్తమ స్వచ్ఛత మరియు హస్తకళా ప్రావీణ్యానికి హామీ ఇస్తుంది. మలబార్ జీవితకాలం ఉచిత నిర్వహణ, ఒక సంవత్సరం పాటు ఉచిత బీమ మరియు బైబ్యాక్ గ్యారెంటీ వంటి విలువ ఆధారిత అదనపు సేవలను అందిస్తుంది. ప్రతి ఆభరణం యొక్క ధర పారదర్శకంగా ప్రదర్శించబడుతుంది, మొత్తం బరువు, రాయి బరువు మరియు తరుగు చార్జీలకు సంబంధించిన వివరాలతో, వజ్రాల ప్రకాశాన్ని అందరికీ అందుబాటులో ఉంచుతుంది. బాధ్యతాయుతమైన ఆభరణాల సంస్థగా, నైతిక మూలాల నుండి మాత్రమే బంగారం మరియు వజ్రాలను సేకరించడం మరియు సుస్థిరమైన వ్యాపార పద్ధతులు మొదలగు అంశాలకు మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ కట్టుబడి ఉన్నది. బంగారాన్ని నమ్మకమైన మరియు అధీకృత మార్గాల ద్వారా సేకరించడమే కాకుండా, బంగారం స్మగ్లింగ్, బాల కార్మికులచే పని చేయించడం మరియు పన్నులు ఎగవేత వంటి అసాంఘిక కార్యక్రమాలకు వ్యతిరేకంగా సంస్థ దృఢమైన వైఖరి కలిగి ఉన్నది. దిగుమతి సుంకాలు ఖచ్చితంగా చెల్లించడం మరియు రాయల్టీ విధానాలకు కట్టుబడి ఉండటం, చేతి వృత్తుల వారికి న్యాయమైన వేతనాలను చెల్లించడం వంటి అంశాల్లో మలబార్ ఎల్లప్పుడూ ముందుంటుంది. మూడు శాతం హెచ్ యు ఐ డి హాల్మార్క్ చేసిన బంగారం, ఐ జి ఐ. జి ఐ ఏ ధృవీకరించిన వజ్రాలు మరియు ఎల్ ఎం బి ఎ మరియు డి జి డి బి వంటి విశ్వసనీయ సంస్థల నుండి బంగారు కడ్డీలు కొనడం వంటి విషయాల్లో మలబార్ తమ ఖచ్చితమైన హామీని నిలబెట్టుకుంటుంది. అని అన్నారు 1993లో స్థాపించబడిన మలబార్ గోల్ మలబార్ గ్రూప్ యొక్క ప్రధాన సంస్థ. 6.2 బిలియన్ డాలర్ల వార్షిక టర్నోవర్తో, మలబార్ ప్రపంచ వ్యాప్తంగా 6వ అతి పెద్ద ఆభరణాల రిటైలర్ గా ప్రఖ్యాతిగాంచింది మరియు డెలాయిట్ లగ్జరీ గూడ్స వరల్డ్ ర్యాంకింగ్ 19వ స్థానం కైవసం చేసుకుంది. మలబార్ బ్రాండ్ భారతదేశం, మిడిల్ ఈస్ట్, యూఎస్ఏ, యూకే, కెనడా మరియు ఆస్ట్రేలియా వంటి 13 దేశాలలో 370కి పైగా షోరూములను నిర్వహిస్తోంద మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ ఆన్లైన్లో కూడా వినియోగదారులకు అందుబాటులో ఉంది.

పర్యావరణ, సామాజిక మరియు పాలన ఈ ఎస్ జి సూత్రాల పట్ల మలబార్ గ్రూప్ బలమైన నిబద్ధతను కలిగియున్నది. సంస్థ సంపాదించిన లాభాల్లో 5% ఆరోగ్యం, గృహ నిర్మాణం, విద్య పర్యావరణ పరిరక్షణ, ఆకలి నిర్మూలన మరియు మహిళా సాధికారత వంటి సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయిస్తుంది. ౨ డైమండ్స్, భారతదేశంలో వైవిధ్యభరితమైన వ్యాపార సమ్మేళనాలు కలిగిన ప్రముఖ సంస అని తెలియజేశారు

# కొత్త సంవత్సరం వేడుకల పేరుతో ప్రజాశాంతికి భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం

**సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలి**

**జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 30, 31 రెండు రోజుల పాటు విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలు**

**డిసెంబర్ 31 రోజుల డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లలో పట్టుబడితే జైలుకే**

**మైనర్లు వాహనాలు నడుపుతూ, పట్టుబడితే అట్టి వాహన యజమానిపై కేసులు నమోదు**

**నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు**

**.. జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్**

**సంగారెడ్డి , డిసెంబర్ 30 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-** నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజల శాంతి, భద్రతలకు విఘాతం కలిగించడాన్ని తీవ్రంగా పరిగణిస్తామని, సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ చిన్నోడు రూపేష్ సూచించారు.

31 డిసెంబర్ వేడుకలకు సంబంధించి, ఎలాంటి అక్రమ మద్యం రవాణా జరగకుండా ఇప్పటికే వాహనాల తనిఖీలు ప్రారంభించడం జరిగిందని, డిసెంబర్ 31 రోజు సాయంత్రం పోలీస్ బృందాలు విస్తృత స్థాయిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేస్తాయని, పట్టణ ప్రాంతాలు మొదలుకొని గ్రామీణ ప్రాంతాలలో రోడ్లపై తనిఖీలు ఉంటాయని తెలియజేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సర వేడుకలకు, పార్టీలకు, డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని, పెద్ద శబ్ధాలతో కూడిన డీజేలు, మైకులు ఏర్పాటు చేస్తే డీజేలను సీజ్ చేసి, సంబధిత వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తీసుకోవడం జరుగతుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, ఇట్టి




విషయాల్లో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే సంబందిత వాహన, కుటుంబ సభ్యులపై కూడా చర్యలు తప్పవని ఎస్పీ గారు హెచ్చరించారు.

నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా నిర్వహించుకునే ఎలాంటి కార్యక్రమాలైన తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, అలాగే ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని, అట్టి వ్యక్తులపై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

జిల్లా ప్రజలకు పోలీసు వారి సూచనలు..

జిల్లా వ్యాప్తంగా 30, 30%ఖు% పోలీసు యాక్ట్ అమలులో ఉందని, పోలీసుల ముందస్తు అనుమతిలేనిది, ఎలాంటి సభలు, సమావేశాలు, నైట్ పార్టీలు నిర్వహించరాదు.

డిసెంబర్ 31 అర్ధ రాత్రి పెద్ద శబ్దాలతో కూడిన డీజేలు, మైకులు, టపాసులు కాల్చి ఇతరులను ఇబ్బందులకు గురిచేయరాదు

జిల్లా వ్యాప్తంగా డీజేలు నిషేధం, నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా, సౌండ్స్ చేస్తూ నడిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుంది. మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే అట్టి వ్యక్తులపై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. న్యూఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గంజాయి వంటి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మితే షాప్ యాజమానులపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవించకూడదు. పైన తెలుపబడిన సూచనలను ఎవరైన ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 కు సమాచారం అందించవలసిందిగా సూచించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలన్నారు. గడిచిన సంవత్సరానికి వీడ్కోలు చెపుతూ.. నూతన ఆశయాలతో కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ.. ఆనందోత్సాహాలతో, తగిన జాగ్రత్తలతో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ సంగారెడ్డి జిల్లా ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.